ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం * *

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.27 00	28.00	36 00
అర్ధసంవత్సరానికి	రు.14 00	15 00	19 00
మూడు నెలలకు	రు. 7.00	8.00	10 00
ఒక నెలకు	రు 2 35	—	—

వివరాలకు → జనరల్ మేనేజర్ ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం ప్ర)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగుళాలవరకు కాలం అంగుళానికి		4 00
కంట్రాక్టు 100 అంగుళాలు 12 నెలలకు	"	3 00
కంపెనీ, సెంట్రల్ కోర్టు నోటీసులు	"	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4 00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్ ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం ప్ర) ← వివరాలకు

110927

సంపుటి 4 : సంచిక 290 * సికిందరాబాద్ 25-7-1964 శనివారం * 4 పేజీలు : 7 పైసలు

నిధుల మళ్లింపువల్ల అధికోత్పత్తి కార్యక్రమాలకు దెబ్బ

సమాజాభివృద్ధి మంత్రుల సమావేశంలో డే ప్రకటన

న్యూఢిల్లీ జూలై 24 (యు ఎస్ ఐ)

వ్యవసాయోత్పత్తి కార్యక్రమాల కోసం ఉద్దేశించిన నిధులను ఇతర ప్రయోజనాలకోసం మార్చి డి వేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్లానింగ్ కమిషన్ ఆదేశాలు పంపుతున్నట్టు కేంద్ర సహకార, సమాజాభివృద్ధిశాఖలమంత్రి శ్రీ యస్. కె. డే తెలిపారు.

ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

నేడిక్కడ జరిగిన రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ గత రెండు సంవత్సరాలలో నిధుల మార్పిడివల్ల సమాజాభివృద్ధి కార్యక్రమం బాగా దెబ్బతిన్నదని శ్రీ డే అన్నారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటి నుండి కేంద్రంలోను, రాష్ట్రాలలోను నిధుల మార్పిడియథేచ్ఛగా జరుగుతున్నదని తత్ఫలితంగా బ్లాకులలో మామూలు సిబ్బంది మాత్రం ఉండడం, కార్యక్రమాల కోసం డబ్బు లేకపోవడం మూలాన ఆసిబ్బందికిపూర్తిపనిలేకుండా పోవడం సర్వసాధారణమైపోయిందని ఆయన అన్నారు.

గత బుధవారం బాడు ఇక్కడ పరిసమాప్తిచెందిన దెబరమ్మెంటు కమిషన్ వర్గ సమావేశం చేసిన సిఫార్సులను ఈ సమావేశం పరిశీలిస్తుంది

ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవంచేశారు.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల బాధ్యతను కూడా చేపట్టిన కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్ రావు, ఆరోగ్య మంత్రి డాక్టర్ మఖీలానయ్యర్ ఈ సమావేశం ప్రారంభోత్సవానికి హాజరైనారు

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రారంభోపన్యాసం చేస్తూ వ్యవసాయం, తదితర ఉత్పత్తి కార్యక్రమాలకోసం అధిక మొత్తాలు కేటాయించాలని సూచించారు అలాగనతో పాటు ఆచరణ ఆచరణతోపాటు ఆలోచన రెండూ సమంగా సాగవలసిన అవసరమెంతైనా ఉన్నదని కూడా ఆయన అన్నారు సమాజాభివృద్ధికార్యక్రమాలలో సత్వర ఫలితాలకోసం చూసేవాళ్ళకు అశాభంగమే కలుగగలదని రోజూ పత్రికలలో వచ్చే శీర్షికలలో మాత్రమే కనిపించేవాళ్లు ఈ కార్యక్రమాన్ని దాని పరికల్పన అది నడవనీయడం మంచిదని ఆయన అన్నారు

స్థానిక ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలసంపూర్ణ సహకారం అత్య

(మిగతా 2వ పేజీలో)

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్య పరిస్థితి

పూర్వమంత సంతృప్తికరంగా లేదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 24 యు ఎస్ ఐ

చండిగఢ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రాష్ట్ర విద్యామంత్రి పి.వి.జి. ఆరోగ్యపరిస్థితి కొన్ని వారాల క్రితం ఉన్నంత సంతృప్తికరంగా ఇప్పుడులేదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్ లో ప్రకటించారు.

ముఖ్య శరీర ధర్మాలన్నీ సక్రమంగానే ఉన్నప్పటికీ, ఆరోగ్యం మెరుగుదల నెమ్మదిగా సాగుతున్నదిగా అని ముఖ్యమంత్రి వివరించారు. ఆయన మాట మళ్ళీ పడిపోయింది. తిరిగి పూర్తిగా కాలేదు. వణుకు ప్రారంభం కాగా చికిత్సచేసే నయం చేసారు.

రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై ఆర్. శివరామప్రసాద్ గతవారంలో చండిగఢ్‌కు వెళ్ళి శ్రీ రాజును చూసి వచ్చారు.

సాదిక్ ప్రభృతులతో చర్చలకై శ్రీనగర్‌కు స్వరణ్ సింగ్ రాక

శ్రీనగర్ - జూలై 24 విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగు నేడిక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ రెండురోజుల పాటు ఉంటారు.

ఇక్కడ ఉన్నకాలంలో ఆయన కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ తదితర మంత్రులతో శ్రీ స్వరణ్ సింగు చర్చలు జరుపుతారు.

శ్రీ సాదిక్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ కాశ్మీర్ హోం మంత్రి శ్రీ డి. పి ధార్ సర్దార్ స్వరణ్ సింగుకు స్వాగతం చెప్పారు.

కాశ్మీర్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ ప్రసాద్ కూడా అదే విమానంలో వచ్చారు.

పరీక్ష ఫీజు లేక ప్రాణత్యాగం

రాజకోట్ జూలై 24 (యు ఎస్ ఐ)

పరీక్ష ఫీజు కట్టడానికి చాలినంత డబ్బులేక ఎవరైనా ఒక్క రేపరీక్షకు వెళ్లి మరొకరు మానకోవలసిన స్థితిలో భార్యాభర్తలమధ్య ఉద్భవించిన చిన్న కలహం విషాదాంతమైన ఉదంతం నేడిక్కడ తెలిసింది

భావనగర్ జిల్లా బోటాడ్ గ్రామానికి చెందిన ఆ దంపతులకు వివాహమై 10 నెలలు కూడా కాలేదు. భార్య రానున్న స్కూల్ ఫైనల్ పరీక్షకు కూర్చుండాలనుకున్నది కాని భర్త బి ఎ పరీక్ష కట్టి తీరుతానన్నాడు ఇద్దరికీ పరిపోయే డబ్బులేదు గనుక భార్యను పట్టే సంవత్సరం వరకు తన ప్రయత్నం వాయిదా వేసుకోమ్మని భండితంగా చెప్పేశాడు

దానితో నిరాశ చెందిన ఆ అమ్మాయి విషం తిని ఆస్పత్రిలో చేర్చిన కొద్దిసేపటికి మరణించినది.

జిల్లా స్థాయిలో అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టే ఏర్పాట్లు

కౌన్సిల్ లో మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 24

ప్రభుత్వ కార్యాలయములు ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులో జరపాలనే విధానాన్ని ఇప్పటివరకు జిల్లాస్థాయిలో అమలు జరుపుతున్నదనీ త్వరలోనే జిల్లా స్థాయిలో కూడా ప్రవేశపెట్టగలమని న్యాయశాఖ మంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడు రాష్ట్ర కౌన్సిల్ లో ప్రకటించారు

1956 అనంతరం నిరవధికంగా ఇంగ్లీషును అధికార భాషగా రాష్ట్ర శాసనసభ కొనసాగించడానికి వీలు కల్పించే బిల్లును కౌన్సిల్ లో ప్రవేశపెడుతూ ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషలను వాడుకలోకి కొనిరావడమనేది దీర్ఘకాల ప్రాతిపదికపై శ్రేయస్కరమని మాత్రమే సాధ్యమని శ్రీ పి వి నరసింహారావు వివరించారు హిందీని కేంద్ర స్థాయిలో అధికార భాషగా ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టుకొంటున్న చర్యలను ఆయన వివరించారు

తరికిరి పదాలను హిందీలో రూపొందించి రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయ సేకరణకు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లు ను కౌన్సిల్ ఆమోదించింది

తెలుగులో సాంకేతిక పదజాలంగా స్వీకరించే నిమిత్తం కేంద్రం హిందీలో రూపొందించిన సాంకేతిక పదజాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ దేశమంతటా ఒకే విధమైన సాంకేతిక పదాలు వాడుకలో ఉండటం అవసరమని కేంద్రానికి తెలిపామనీ ఆయన వివరించారు.

ప్రభుత్వాన్ని దేశంపై రాష్ట్ర చెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖ డైరెక్టర్ తెలుగులో పార్ట్ పాండ్‌మ రూపొందించ చేపారని అది ఇప్పుడు ముద్రణ యోతున్నదనీ న్యాయ శాఖ మంత్రి వివరించారు.

శాసనాలను అమలుపరచడంలో ఈ నూతన పదజాలాన్ని ఉపయోగించాలని ఆయన అన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వ విధానాన్ని విమర్శించేవారు, ఉద్యోగవేత్తలు పూర్తిగా అలా జరగాలని కోరారనీ ఆయన అన్నారు

యూనివర్సిటీ స్థాయిలో బోధనా భాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టవలసిందిగా కోరుతూ లోగడ ఉస్మానియా ఎన్నవిద్యాలయం విజయనంతగా దీనిని బాధించినదనీ ఇప్పుడు జరుగుతున్నది తిరిగమనమనీ శ్రీ మంత్రి అన్నారు

అధికారభాషగా ఇంగ్లీషును కొనసాగించాలని యత్నించడం ప్రమాదకరమైనదనీ. మాతృ భాషలో విద్యాబోధన జరగడం సహజమని శ్రీ కుర్మాచార్యులు అన్నారు. శ్రీ గోవిందరాజులనాయుడు అదే వాదాన్ని సమర్థిస్తూ ఈ బిల్లువల్ల ఇంగ్లీషు వాడకాన్ని నిరవధికంగా పొడిగించాలని కోరడం జరుగుతున్నదనీ అ ఆ తీవ్ర తమ భావాలు ప్రస్తుతం ఇంగ్లీషుస్థానాన్ని ఆక్రమించరాదని కాదనీ ఆయన వివరించారు

గ్రాడ్యుయేట్ నియోజకవర్గంనుండి ఎన్నికైన సభ్యుడు శ్రీ వై సి రంగారెడ్డి ప్రవేశపెట్టిన సవరణలు శాస్త్రీయ పరిభాషలో మహా రాష్ట్రీయ సాధించిన రష్యా ఇంగ్లీషు భాషను ఉపయోగించడంలేదని పేర్కొంటూ తెలుగును అధికార భాషగాను బోధనాభాషగాను అభివృద్ధి చేయాలని అన్నారు

శ్రీయుతులు ఎ నీలకంఠారెడ్డి అక్కల కోటయ్య సుప్రసిద్ధకవి ఆయిన శ్రీ గడియారం వేంకటశాస్త్రి బిల్లును సమర్థించారు.

శ్రీయుతులు మధుకర రావు కె కోటిరెడ్డి బిల్లుకు సముఖంగా ప్రసంగించగా. శ్రీ పి. రామమూర్తి బిల్లును వ్యతిరేకిస్తూ ప్రసంగించారు

తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టే విషయంలో నిర్దిష్టమైన గడువును పేర్కొనాలని శ్రీ వి పి రాఘవాచారి అన్నారు.

శ్రీ అత్యయ్య గడువును పేర్కొనవందుకు విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఇనామ్‌ల రద్దుబిల్లు పరిశీలనకై సంయుక్త సెలెక్ట్ కమిటీ వలకోల్పాలనే అసెంబ్లీ నిర్ణయం కౌన్సిల్ ఏకీభవించింది.

సంయుక్త సెలెక్ట్ కమిటీ కౌన్సిల్ సభ్యులుగా శ్రీయుతులు కె. వి ప్రభాకరరెడ్డి, ఎ. లింగయ్య సుబ్బాన్నా, పి. వరసింగరావు, శ్రీమతి ఫై జున్నిసాబేగమ్ శ్రీ సీతారామరెడ్డి, శ్రీ మక్దుం మొహియుద్దీన్ లను నామినేట్ చేసేటట్టు కౌన్సిల్ ఉపాధ్యక్షులైన శ్రీ యం. ఆనందం ప్రకటించారు.

అంతకు ముందు ఈబిల్లుపై చర్చలో శ్రీయుతులు యన్. ప్రసాద్ రావు డి. గోవిందరాజులు నాయుడు, శ్రీ కె. రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి బిల్లు ఉద్దేశ్యాలను వివరించారు.

చమురు అన్వేషణకు 225 కోట్ల కేటాయింపు

కలకత్తా జూలై 24 (పి టి ఐ)

చతుర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో మాంగనులు అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం 225 కోట్ల రూపాయలను ప్రత్యేకం చేసినట్టు కేంద్ర మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడిక్కడ చెప్పడం జరిగింది

పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలోను తుర్పులోప్రాంతాలలో కావేరి డెల్టా ప్రాంతంలోను మాంగనుల అన్వేషణ జరుగుతున్నదని ఆయన వివరించారు

నగరంలో బిచ్చగాళ్ల ప్రక్షాళన కార్యక్రమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ జూలై 24

జంట నగరాలలో తిరిగే బిచ్చగాళ్ళ సంఖ్యను, రేపు సోమవారం మాతృపూజ ఉత్సవాలు జరిగేలోపునగానీ అతర్వాతగానీ పట్టుకొని తీసుకు పోవడం జరుగుతుందని నగర మునిసిపల్ కార్పొరేషన్ అదనపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోవిందరామన్ నేడొక ఇంటర్వ్యూలో తెలియజేశారు

200 మంది బిచ్చగాళ్ళను లాలాపేటలోని బి తుకు గృహంలో పునరావాసం కల్పిస్తారు

బితుకు గృహంలో చేరకోవడంలో వికలాంగులకు, పని పాటలు చేసుకోవే శక్తి లేనివారికి ప్రాధాన్యం యిస్తారు

శారీరక దృఢత్వం కలవారిని బితుకు నిరోధ చట్టం క్రింద ప్రాసిక్యూట్ చేస్తారు.

పాక్ మండలంలో పాక్ దళాల కాల్పులు కొనసాగింపుపై ఫిర్యాదు

జమ్మూ జూలై 24 (పి టి ఐ)

కాశ్మీర్‌లోని భారత స్థావరాలపై విరాయుధ పోరులపై మరణ పాకుటతో నిర్లక్ష్యంగా పాక్ దళాలు అరుపుతున్న కాల్పులు నిన్నటిరోజు మరణాలు సాగినట్టు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది

చాంబ్ మండలంలోని దేశాలు రక్షణంగా ఉన్న మహాన్, తుపోగ్రామాలపై పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపాయి

యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాక్ బలాలు జరిపిన తుపాకుల పై సమితి పరిశీలకులకు భారత ప్రభుత్వం ఫిర్యాదు చేసింది

పూంచ్ మెండహార్ వాపేరా కుంటలాలలో యుద్ధ విరమణ రేఖ పొడవునా పాక్ బలాలు కందకాలు, తవ్వుతూ, బంకరు నిర్మిస్తున్నట్టు కూడా ఇక్కడికి వచ్చిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ద్రాస్ సమీపంలో మరో పేలుడు

న్యూఢిల్లీ - ఈ నెల 20 వ తేదీన పాక్ గూఢచారులు విధ్వంసక చర్యల ఫలితంగా పేలిపోయిన డంపులో ద్రిడ్డికి మూడు గా మూడు మైళ్ళ దూరంలో మరునాటి రోజున మరో పేలుడు సంభవించింది

ద్రిడ్డి పేల్చి వేసిన పాక్ గూఢచారులు వదలి వెళ్ళిన బాంబు ఫలితంగా రెండవ పేలుడు సంభవించినట్టు తెలుస్తున్నది. ఈ నెల 17వ పౌర్ణమి రోజు ప్రాంతంలో చిరాగ్రుడు అక్రమించిన 30 మంది రజాకార్లలో నలుగురు హతులైనారనీ, మరుగు గాయపడ్డారనీ ఆ వార్తలు పేర్కొంటున్నాయి

భారత్ పాక్ హోమ్ మంత్రుల సమావేశంపై అధికార ధృవీకరణ

న్యూఢిల్లీ, జూలై 24

భారత పాక్ మంత్రుల సమావేశం ఆగస్టు మూడవ వారంలో జరగనున్నట్టుగా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ ధృవీకరించారు ఈ విషయం లో పాకిస్తాన్ నుండి అధికారికంగా వర్తమానం అందవలసి ఉన్నట్టు ఆయన వివరించారు.

చౌక దుకాణాల వద్ద ఆల్లర్ల నివారణ

స్వచ్ఛంద సంస్థలు, పోలీసుల సహకారంతో కృషి చెయ్యాలని నిర్ణయం

హైదరాబాద్, జూలై 24

చౌక దుకాణాల వద్ద అవాంఛనీయమైన ఎట్టి సంఘటనలు జరగకుండా నివారించడానికిగాను కట్టుదిట్టాలు చెయ్యాలని నేడు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

జాయింట్ కలెక్టర్ ఏర్పాటు చేసిన పై సమావేశానికి నగర శాసన సభ్యులు కార్పొరేటర్లు పోలీస్ శాఖ ప్రతినిధి హాజరైనారు.

స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీసులు పరస్పర సహకారంతో శాసనసభ్యుల కార్పొరేటర్ల మార్గదర్శకత్వంలో చౌక దుకాణాలవద్ద ఎట్టి అల్లర్లు జరగకుండా జాగ్రత్త చర్యలు గైకొనాలని సమావేశం అభిప్రాయ పడినది

చౌకడిపోల క్రమ నిర్వహణకుగాను అన్ని విధాల సహకరించ గలమని శాసనసభ్యులు అధికారులకు హామీ ఇచ్చారు.

అక్రమ మార్గాలను అవలంభిస్తున్న చౌకడిపోలను మూసి వేయించడంపట్ల పలువురు హర్షం వ్యక్తపరిచారు. చౌక దుకాణాలులేనిచోట్ల, అక్రమాలు చేసిన డిపోలను మూసివేయించినచోట్ల కొత్త చౌకదుకాణాలు ఏర్పాటు చేసే విషయంలో సహకరించగలమని కూడా శాసన సభ్యులు హామీ ఇచ్చారు.

ఆరోపించింది

పరిస్థితి మరింత విషమించకుండా అరికట్టడానికి కార్యవర్గం పంచ సూత్ర పథకాన్ని సూచించింది (1) ఆహార ధాన్యాల సరఫరా బాధ్యతను నిజాయితీ పరులైన వర్తకులకు అప్పగించడం (2) నిబంధనలను ఉల్లంఘించిన వారిపై డిపార్ట్‌మెంటు ద్వారా మాత్రమేకాక కోర్టులలోకూడా కఠినచర్యలు గైకొనడం 3 ఉత్తరువులను అమలుపరచే బాధ్యతను నిజాయితీ పరులైన అధికారులకు అప్పగించడం. (4) ప్రతినియోజక వర్గంలో అధికారులు, అనధికార ప్రతినిధులతో కూడిన విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయడం (5) చౌకధర దుకాణాల సంఖ్యతో పాటు దుకాణాలకు నిర్ణయించిన కోటాలను పెంచించడం ఈసమస్యలను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించడం.

కార్యవర్గం ఈతీర్మానంపై మూడు పర్యాయ గంటలసేపు చర్చ జరిపింది ఆహార, వ్యవసాయశాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించాలని శాసనసభ్యుడు శ్రీ యం. యం హాషిం, శ్రీ యస్. ఆర్. వెంకటేశంతో సహా పలువురు సభ్యులు సూచించారు.

ఆహార సమస్యను ముఖ్యమంత్రిస్వయంగా నిర్వహించాలి.

నగర కాంగ్రెస్ కమిటీ

కార్యవర్గం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్‌లో బహిరంగ విపణి విస్తరిస్తున్న ఆహార పరిస్థితిపట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చుతూ నగర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం నేడు తీర్మానం ఆమోదించింది.

ఈ సమస్యకు సంబంధించిన వ్యవహారాలను స్వయంగా పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రికి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

బియ్యం, గోధుమ, చక్కెర సంబంధి విషయంలో ఇప్పుడున్న ఏర్పాట్లు సంతృప్తికరంగా లేవని రుజువైనదనీ ఈ పద్ధతిమూలంగా మరింత అయోమయం ఏర్పడి అక్రమాలకు ఎక్కువ అవకాశాలు జరుగుతున్నదని తీర్మానంలో పేర్కొన్నారు.

పరుగున అక్రమంగా దాచి వేసిన వారిపై బ్లాక్ మార్కెట్లర్లపై చర్యలు గైకొనడంలో ప్రభుత్వాధికారులు పూర్తిగా విఫలమైనారని కార్యవర్గం ఆరోపించింది

పరిస్థితి మరింత విషమించకుండా అరికట్టడానికి కార్యవర్గం పంచ సూత్ర పథకాన్ని సూచించింది (1) ఆహార ధాన్యాల సరఫరా బాధ్యతను నిజాయితీ పరులైన వర్తకులకు అప్పగించడం (2) నిబంధనలను ఉల్లంఘించిన వారిపై డిపార్ట్‌మెంటు ద్వారా మాత్రమేకాక కోర్టులలోకూడా కఠినచర్యలు గైకొనడం 3 ఉత్తరువులను అమలుపరచే బాధ్యతను నిజాయితీ పరులైన అధికారులకు అప్పగించడం. (4) ప్రతినియోజక వర్గంలో అధికారులు, అనధికార ప్రతినిధులతో కూడిన విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయడం (5) చౌకధర దుకాణాల సంఖ్యతో పాటు దుకాణాలకు నిర్ణయించిన కోటాలను పెంచించడం ఈసమస్యలను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించడం.

కార్యవర్గం ఈతీర్మానంపై మూడు పర్యాయ గంటలసేపు చర్చ జరిపింది ఆహార, వ్యవసాయశాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించాలని శాసనసభ్యుడు శ్రీ యం. యం హాషిం, శ్రీ యస్. ఆర్. వెంకటేశంతో సహా పలువురు సభ్యులు సూచించారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్ జూలై 24

ప్రారంభ ధర	31-45
ముగింపు ధర	31-80

రాష్ట్రంలో వైద్యసౌకర్యాల పట్ల మంత్రి సంతృప్తి

కాల్ అటెన్షన్ తీర్మానంపై కౌన్సిల్ లో ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూలై 24

రాష్ట్రంలోని ఆసుపత్రులలో పడకల సంఖ్యను పెంచడానికి, ఎప్పటికప్పుడు చర్యలు గైకొంటున్నామని, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ అన్నారు

ఆసుపత్రులలోని పర్యాటకులపై, శ్రీ ఎస్ రామారావు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూ ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ మంత్రిపైవిధంగా అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో గల మొత్తం పడకలసంఖ్య 15500 అని ఇది భారతదేశంలోని సరాసరికన్నా ఎక్కువఅని మంత్రిచెప్పారు ఆసుపత్రుల పడకలసంఖ్యకన్నా ప్రవేశార్థులసంఖ్య చాలా ఎక్కువగా వుందని. ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని పడకలసంఖ్య 1000 కాగా, ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్ల సంఖ్య 1165. అని ఆయన అన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో బెడ్స్ కొత్తవార్డు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో, పేయింగ్ పేషంట్లు కార్యాలయానికి కొత్తభవనాన్ని నిర్మించాలని ప్రతిపాదనను అత్యవసర పరిస్థితి దృష్ట్యా నిలిపివేయవలసి తప్పిందని, యీ ప్రతిపాదనను యీ సంవత్సరం అమలుపరచవచ్చునని ఆయన అన్నారు.

ఆసుపత్రుల సిబ్బంది

ఆసుపత్రు లన్నిటిలోను తగినంత సిబ్బంది ఉన్నదని ఇతే మొత్తంమీద వైద్యసిబ్బంది కొరత ఉన్నదని కాలక్రమానుయాయి కొరతతీరగలదని ప్రభుత్వం ఆశిస్తోందని ఆయన అన్నారు.

ఆసుపత్రులకు మందులు సరఫరా

(మిగతా 2వ పేజీలో)

ఇటలీలో నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం

రోమ్, జూలై 24 (ఎ పి.)

అల్డూమోరో నాయకత్వాన ఇటలీలో ఏర్పడిన నూతన మిశ్రమ మంత్రివర్గం నిన్న ప్రమాణ స్వీకారం చేసింది

నౌకలో ప్రేలుడు వల్ల 14 మంది మరణం

అల్జీర్స్ జూలై 24

అల్జీరియాలోని బోన్ రేవులో ఒక ఇజిప్టు నౌకలో ప్రేలుడు సంభవించి 14 మంది మరణించారు.

ప్రాంతీయ సంఘ సమావేశంపై రిట్ తోసివేత

హైదరాబాద్, జూలై 24(పి. టి. ఐ)

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టం సవరణ బిల్లుపై పరిశీలనకు ఈ నెల 10వ తేదీ జరిగిన తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశం చట్ట సమ్మతం కాదని పేర్కొంటూ, తెలంగాణా ప్రాంతానికిచెందిన అయిదుగురు అసెంబ్లీ సభ్యులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాల కృష్ణన్ నాయర్ నేడు త్రోసిపుచ్చారు

ప్రాంతీయ సంఘ సమావేశం జరుగుతుందని తమకు నోటీసు అందలేదనీ అందువల్ల సమావేశం చట్ట విరుద్ధంగా జరిగినట్టు ప్రకటించాలని శ్రీ వంటేమాతరం రామచంద్రరావు మరి నలుగురు శాసన సభ్యులు రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ దరిమిలా ఆమోదించిన ఈ బిల్లును గవర్నర్ ఆమోదానికి సమర్పించకుండా మంత్రి మండలికి ఆదేశం జారీచేయాలని ధరఖాస్తులు విజ్ఞప్తి చేసారు.

రిట్ దరఖాస్తును త్రోసి పుచ్చుతూ, ప్రాంతీయ సంఘ సమావేశం జరుగుతుందని ఇచ్చిన నోటీసు అసెంబ్లీ నియమావళి అనుగుణంగాఉందనీ నోటీసు అఫిమలో కూడా నోటీసు పెట్టారనీ న్యాయమూర్తి పేర్కొన్నారు.

ప్రాంతీయ సంఘం అసెంబ్లీ కమిటీ వంటదికాదనీ దీనికి ప్రత్యేకవళ్ళ వోదాకలదన్న దరఖాస్తుదారుల వాదంతో న్యాయమూర్తి ఏకీభవించలేదు బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపడం శాసన నిర్మాణంలో ఒక భాగం మాత్రమేనని న్యాయమూర్తి పేర్కొన్నారు.

పసిఫిక్ ప్రాంతంలో తీవ్ర భూకంపం

ఉప్సల (స్వీడన్) జూలై 24

పసిఫిక్ వాయువ్య మండలంలో కుర్రైల్ దీవుల పరిసరాలలో నేడు తీవ్రమైన భూకంపంరావించినట్టు ఉప్సల భూగర్భ పరిశోధనా కేంద్రం నేడు ప్రకటించింది.

విజయవాడలో చౌకడిపోల మూసివేత

పట్టణంలోని 14 మిల్లులలో కంట్రోల్ ధరకు బియ్యం అమ్మకం ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జూలై 24

బియ్యమునకు కొత్త ధరలు నిర్ణయించడానికి, ధాన్యం పేకరణకు కొత్త విధానం అమలుకు ఆలస్యమయ్యే అవకాశమున్నందున 10 రోజులలో విజయవాడ బియ్యం కొరతను ఎదుర్కొనకతప్పదు రైతులు తమ వద్ద నున్న నిల్వలకు ఎక్కువ ధర రాగలదన్న ఆశాభావంతో గత నెల 24వ తేదీ నుండి వాటిని అమ్మడం లేదు మిల్లుల యజమానులుకూడ తమవద్ద వున్న బియ్యం నిల్వలను కంట్రోలు రేటుకు చిల్లర వర్తకులకు అమ్మడంలేదు స్టాంటాల్ అక్కుళ్లకు కంట్రోల్ ధర 56 రూపాయలు నిర్ణయమై వుండగా దీని మార్కెట్ ధర 1 కిలోగ్రాం ఒకటి 66 పయాపైసలకు పెరిగింది రాశ్యాన్ని రైతులవద్ద నుండి నేరుగా పేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు నాలుగు రోజులలో కొత్త విధానాన్ని ప్రకటించగలదని తెలుస్తున్నది దుకాణాలకు బియ్యం సరఫరా చేసే విషయంలో అవసరమైన సర్దుబాట్లు జరగడానికి కొంతకాలం పట్టవచ్చు

జిల్లా ధాన్యం కొనుగోలు అధికారి పట్టణంలోని సుమారు 150 చౌకధరల దుకాణాలకు జారీచేసిన పర్మిట్లలో 10 పర్మిట్లను మాత్రం మిల్లులయజమానులు మన్నించారు. దీని ఫలితంగా పట్టణంలోని చౌకధరల దుకాణాలను అన్నింటిని మూసివేయడం జరిగింది రాష్ట్ర ఆహార మంత్రి ఆదేశాల ప్రకారం ఇక్కడి 14 బియ్యం మిల్లులలో అక్కుళ్లు బియ్యమును కిలో ఒకటి 60 పయాపైసల (కంట్రోల్ ధర) కొన్నవి వినియోగదారులయాల వద్ద పికెటింగు చేస్తారన్నారు

దార్లకు విక్రయిస్తున్నారు విజయవాడ సెంట్రల్ లో ఆపరేటివు స్టోర్సు పట్టణంలో నడుపుతున్న 6 కౌంటర్లలో అమ్మకానికి కృష్ణాకెనాల్ లోని సెంట్రల్ గిడ్డంగులనుండి బియ్యం రప్పించారు

ధరల పెరుగుదలకు వ్యతిరేక సత్యాగ్రహం

కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 24 (పి టి ఐ)

అధిక ధరలకు, గుత్త వ్యాపారులకు దురుకలను అక్రమంగా దాచేవారికి ప్రభుత్వ విధానాలకు ధనిక వర్గాల సమ విద్రోహ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని దేశవ్యాప్తంగానిర్వహించడానికి భారత కమ్యూనిస్టు పార్టి నిశ్చయించినట్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ డాంగే నేడిక్కడ వెల్లడించారు

కమ్యూనిస్టు పార్టీ వచ్చే నెల 24 వ తేదీన దేశవ్యాప్తంగా 5 రోజుల సత్యాగ్రహాన్ని ప్రారంభించడంతో తన ఉద్యమ నిర్వహణకుపక్రమిస్తుంది. దేశవ్యాప్తంగా ప్రారంభించే తరహాలో సాధ

పంచాంగం

2-7-1964

శనివారం

శ్రీ క్రోధినామ సంవత్సర ఆషాఢ బహుళ పాడ్యమి రాత్రి 9.36 వరకు శ్రవణా నక్షత్రం రాత్రి 2.12 వరకు వర్జ్యం ఉదయం 6.26 వరకు

ఆంధ్రభూమి

శనివారం, 25 జూలై 1964

శ్రీనందా ముందుచూపు: కొన్ని భావాలు

సర్వేక్షణలలో మా శాంతి భద్రతలు కాపాడడం ప్రభుత్వాల ప్రాథమిక కర్తవ్యం. వాటికి భంగం వస్తుందని ముందుగా తెలిసినప్పుడు, లేదా అభిప్రాయపడినప్పుడు, తగిన జాగ్రత్తలు తీసుకోవడం అతకన్నా అవసరం. వీటన్నిటికన్నా సర్వోత్కృష్టమైన పద్ధతి ఒకటుంది: శాంతి భద్రతలు భంగం కలగడానికి అవకాశం యిచ్చే పరిస్థితులే రాకుండా చేయడం. సంఘ విద్రోహ శక్తులను పురిగొల్పి, ప్రభుత్వాన్ని చికాకు పరచడమే వృత్తిగా పెట్టుకున్న కొద్ది మందిని మినహాయిస్తే (అందులో రాజకీయ పార్టీలూ, అరాచక శక్తులూ వగైరా ఉంటాయి) తక్కిన పంథం, జనబాహుళ్యం ఎన్నడూ అరాజకాన్ని కోరుకోరు. వారికి కావలసినవి శాంతి భద్రతలు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా స్థూలంగా సంఘం ప్రశాంతంగా ఉండంటే కారణం జనబాహుళ్యపు శాంతి ప్రియత్వం.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా రాష్ట్ర ప్రభుత్వాలకు తాజాగా సర్క్యులర్ లేఖ వ్రాస్తూ, ముఖ్యమంత్రులను యిప్పటినుండే హెచ్చరించారట; ఆహార ధాన్యాల కొంత, అధిక ధరలు — యీ బాధలను పురస్కరించుకుని, నిరసన ప్రదర్శనలు జరపడానికి కొన్ని ప్రతిపక్షాలు సన్నాహాలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఆగస్టు 1వ తేదీన ప్రదర్శనలు జరపడానికి సంయుక్త సోషలిస్టు పార్టీ నిశ్చయించింది. కమ్యూనిస్టు పార్టీ కూడా రంగంలోకి వస్తున్నది దేశవ్యాప్త ఉద్యమాలకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అందుచేత జాగ్రత్తగా ఉండవలసిందని నందాగారు ముఖ్యమంత్రులను హెచ్చరిస్తున్నారు వాటి: శాంతి భద్రతలకు భంగం కలిగే పక్షంలో కఠినమైన నివారణ చర్యలు తీసుకోవాలని హోమ్ మంత్రి ఆదేశం.

ఆయన ముందుచూపు సంకల్పం బహుశా సమాత్రం ఆక్షేపించేటట్లు కాని. ప్రతి పక్షాలూ ప్రజల ఆకలి యాత్రలూ అనే సరికి ఆదికి ముందే ఎక్కడలేని చురుకూ పుటుకొచ్చి అన్ని రకాల కట్టుదిట్టాలూ చేస్తున్నారు అందులో పదోనతు దృఢ వెఖగిని అటు బాక్ మార్కెటీర్ల కట్టడి, మిల్లర్ల ఆటా ధన్యం దాచేసున్న భారీ ఖాసాముల పటా పలబిచి దొంగ నిల్వలను వెలికితీసి సంఘ విద్రోహులను కఠినంగా శిక్షిస్తే సగం సమస్య పరిష్కారమై ప్రజా ఉద్యమాలకూ ప్రదర్శనలకూ అవసరమే ఉండదేమో!

పాలక వర్గానికి ఆపాటి చిత్తశుద్ధి ఉంటే పరిస్థితి యింతవరకూ దిగజారేదే కాదు. దొంగవ్యాపారులూ, కృత్రిమంగా ధరలను పెంచుతున్న ప్రజా వ్యతిరేకులూ సంఘాన్ని దోచుకుంటూంటే నిస్సహాయంగా చూస్తూ ఊరుకుంటున్న పాలకవర్గం సగం మనస్సుతో ఏవో చర్యలు తీసుకుంటున్నట్లు తోపింప చేస్తున్న ప్రభుత్వం. ప్రతిపక్షాల ప్రదర్శనలనే సరికి ఉలిక్కిపడి శాంతి భద్రతలకోసం పోలీసువాళ్ళ బెల్టులను మెరుగుట్టుకోమంటున్నది అంత ఆందోళన పడాల్సిన సందర్భానికి ఎందుకు కలగాలి? ప్రదర్శనలు ప్రశాంతంగా నే జరుగుతాయన్న విశ్వాసం ఆయనకెందుకు లేదు? కీడెంచి మేలెంచమన్నటు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారా?

కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కలగచేసుకోరు ప్రజల మధ్యకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని, వక్రకుల అక్రమాలను బహిర్గతం చేసి ప్రభుత్వాన్ని కదిలించరు. ప్రజల తరఫున వాదోపవాదాలు చెయ్యరు. అందుచేత ప్రజలకు ఎవరో ప్రతినిధులు ఉండ లికదా! ప్రతిపక్షాల వారు అందుకోసం నడుంబిగిస్తే వాళ్లకు రాజకీయదురుద్దేశాలు అంటగడతారు, తిండి కావాలనడం రాజకీయమా? ధరలు తగ్గాలనడం రాజకీయమా?

ఇంకొక విడ్డూరమైన వార్త: అధిక ధరలను అరికట్టడానికి ధర్మమ తీసుకోవడానికి ఏ మంత్రిత్వశాఖదో కేంద్రంలో యింకా నిర్ణయం కాలేదట! ఆ విషయాన్ని పరిశీలించడానికి ప్రధాని త్వరలో ఆర్థిక మంత్రితోనూ, ప్లానింగ్ కమిషన్ డెప్యూటీ చైర్మన్ తోనూ ఆహార, హోమ్ శాఖల మంత్రులతోనూ సమాలోచనలు జరుపుతారట! ప్రాథమిక చర్చల తర్వాత. మొత్తం కేంద్రమంత్రి వర్గం సమావేశమై సమస్యను పరిశీలిస్తుందట! దీనిపై వ్యాఖ్యానించి ఏం యోజనం?

పరిస్థితి తీవ్రతను పాలక వర్గం ఎంత వరకూ అర్థం చేసుకుందోగాని. సమస్యను చక్కదిద్దడంలో విఫలమవుతున్నది; ఇదే మనస్తత్వంతో ప్రవర్తిస్తే మరింత నిస్సహాయులవుతారుగాని పరిష్కరించలేరు. ప్రజలు యింత కటకటలాడుతూంటే మంత్రులు కనీసం లాంఛనప్రాయంగా నైనా కొన్ని నియమాలు పాటించ లేకపోతున్నారు. బజారులో బియ్యానికీ అన్నిటికీ కటకట; గాని ప్రభుత్వం పేరుతో మంత్రులు యిచ్చే భారీ డిన్నర్లూ, "సంఘ పెద్దల" ముండి మంత్రులు తీసుకునే భారీ డిన్నర్లూ అవి నజావుగా సాగిపోతూనే ఉన్నాయి. ఏ మాత్రం తగ్గలేదు. ప్రజల మనస్సులను యీ కరువు కాలంలో నొప్పించకుండా ఉండాలంటే కనీసం యీ వృథా డిన్నర్లను తగ్గించడం యుక్త. అన్ని సూచనలు చేస్తున్న శ్రీ నందా. యిలాంటి సూచనలను మాత్రం రాష్ట్రమంత్రి వర్గాలకు చెయ్యరు! నడిచిపోతున్నది రాజ్యం. ప్రశ్నించే ధైర్యం ఎవరికుంది?

8 లక్షల టన్నుల అమెరికా గోధుమల దిగుమతికి ఏర్పాటు

వాషింగ్టన్, జూలై 24 (రాయిటర్)

ఐదున్నర కోట్ల డాలర్లు ఖరీదుచేసే 8 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు పి.ఎల్. 480 ఒప్పందంక్రింద ఇండియాకు సరఫరా చేయడానికి అమెరికా వ్యవసాయశాఖ ఉత్తర్వు జారీ అయినది.

ఈనెల 30వ తేదీనుండి నవంబర్ 30వ తేదీలోగా గోధుమలను నౌకలలో రవాణా చేస్తారు

యు.పి. ఆహారపరిస్థితిపై పరిశీలన

మంత్రి సుబ్రహ్మణ్యం లక్నో వెళ్లనున్నట్లు ప్రకటన

జయపూర్, జూలై 24 (యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్‌లోని ఆహార పరిస్థితిని పరిశీలించడానికి కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం యీనెల 31వ తేదీన లక్నో వెడతారు

ఆహార పరిస్థితిని గూర్చి పరిశీలించడానికి దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా పర్యటించవలిసివుంది శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

దక్షిణరాష్ట్రాలలోని అన్నిప్రాంతాలలోను పర్యటించాలని కానిపుడు బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో పర్యటించి ఆ తరువాత కలకత్తా ఖుదపేశ్వర్ వెళ్ళాలని యోచిస్తున్నానని ఆయన అన్నారు.

యు.పి ఆహార మంత్రి న్యూఢిల్లీ పయనం

లక్నో: కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను కలుసుకోవడానికి ఉత్తరప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ తగ్ మోహన్ సింగ్ నెగె నిన్న రాత్రి రైలులో న్యూఢిల్లీకి బయలుదేరివెళ్లారు

ఆ వేకమంది ఆహారశాఖ అధికారులు కూడా శ్రీ నెగెతోపాటు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కూడా కలుసుకోగలనని న్యూఢిల్లీకి బయలుదేరే ముందు శ్రీ నెగె పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కొత్తస్కేళ్ళ అమలులో సర్వీసు వెయిటేజికై స్టేషన్ మాస్టర్ల విజ్ఞప్తి

శంకరపల్లి, జూలై 24

స్టేషనుమాస్టర్ల, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లసమాఖ్యకింద్రాబాదు డివిజన్ కార్యవర్గం నెలవారి సమావేశంవల్ల హనుమయ్య హాలులోజరిగినది. సమావేశానికి శ్రీసి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

సంఘ నిర్వహణకు సంబంధించిన విషయాలు చర్చించబడినవి కార్యదర్శి వి. బి. రాజరత్నం గత సమావేశ వివరాలనుచదివారు. కోశాధికారి శ్రీ ఎ. శ్రీనివాస్ ఆర్థికనివేదిక సమర్పించారు. అర్జనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. క్రిష్ణన్ ధన్యవాదములు తెలిపారు.

ప్రభుత్వమువారు క్రొత్తస్కేళ్ళను అమలు పరచునపుడు బకాయి వెయిటేజీలను చెల్లించాలని తీర్మానించారు. స్టేషన్ మాస్టర్ల, అసిస్టెంట్ మాస్టర్ల వర్గంలోకి ఇంటర్ పాలేషన్ వద్దనిచెప్పి అమలుచేయడం వెంటనే ఆపివేయాలనికోరారు. రాత్రిడ్యూటీ అలవెన్సు ఇవ్వాలని వెంటనే ప్రమోషన్లను అమలుచేయాలని కూడా కోరారు.

అలియాబాదులో 14 బస్తాల గోధుమల అక్రమనిల్వ పట్టివేత

హైదరాబాద్, జూలై 24

అలియాబాద్‌లో ప్రజలకు అమ్మడానికి పనస్‌పతి గోదాము నుండి తీసుకువచ్చిన 14 బస్తాల గోధుమలను దుకాణదారు కౌకు దుకాణంలో పెట్టకుండా అక్రమంగా ఇండ్లకు చేరవేస్తుండగా స్థానిక ప్రజలు పట్టుకొని జిల్లా కలెక్టరాఫీసుకు చెందిన సర్వేపేక్షక సిబ్బందికి అప్పగించారు.

డిప్యూటీ తహశీల్దార్ శ్రీ హరహరి రావు వెంటనే వచ్చి దుకాణంలో తనిఖీ చేయగా 14 బస్తాలు తక్కువ వున్నట్టు తేలింది.

జయప్రకాశ్‌తో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 24 (పి టి ఐ)

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో నిన్న రాత్రి సుమారు గంటసేపు చర్చలు జరిపారు.

దేశంలోని రాజకీయ పరిస్థితిని గూర్చి వారు చర్చించినట్టు తెలుస్తోంది.

శ్రీ కామరాజ్ నేడు మదరాసుకు బయలుదేరి వెడతారు.

కెన్యాపార్లమెంటు భవనంలోని విదేశీయుల పటాల తొలగింపు

నైరోబీ, జూలై 24 (పి టి ఐ)

బ్రిటన్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల సందర్భంలో, కెన్యా పార్లమెంటు భవనంలోని మాజీస్పీకర్ల రెండు చిత్రపటాలను, అధికార పార్టీ సభ్యులు బయట పారవేశారు

లండన్‌లోని కెన్యా హైకమిషన్ భవనంపై అఫ్రికావ్యతిరేక నినాదాలను వ్రాసినందుకు నిరసన తెలియచేయడానికి కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ సభ్యులు బ్రిటిష్ హైకమిషనర్ ను కలుసుకోవాలని ప్రయత్నించారు

హైకమిషనరును కలుసుకోవడానికి ముగ్గురుసభ్యులనుమాత్రమేఅనుమతించగలమని హైకమిషనర్ కార్యాలయ ఉద్యోగి ఒకరుచెప్పగా అధికార పార్టీ సభ్యులు, హైకమిషన్ కార్యాలయంనుండి వాకౌట్ చేశారు. వారు పార్లమెంటు భవనానికివచ్చి, మాజీ స్పీకర్ల చిత్రపటాలను బయట పారవేశారు

కర్నూలులో కార్మిక శిక్షణ కేంద్రం

కర్నూలు, జూలై 24

ఇక్కడ కార్మిక శిక్షణ కేంద్రంలో ఇటీవల ప్రభుత్వ ముద్రణాలయంపాంచేతిక సిబ్బంది సీనియర్ ఫోర్ మన్ శ్రీ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. మొత్తం 25 మంది పాల్గొన్నారు.

సహాధ్యక్షుడు కార్మిక విద్యాకేంద్రం [illegible] చారు, ప్రెస్ ఉద్యోగుల సంఘంకార్యదర్శి శ్రీ హనుమంతరెడ్డి వర్కర్ టీచర్ ఇ నరసింహులుకూడా ప్రసంగించారు

శ్రీ యం. కె. దాస్ వందన సమర్పణ చేశారు

డిగాల్ విమర్శలపై అమెరికన్ వర్గాల ఆగ్రహం

వాషింగ్టన్, జూలై 24 (ఎ పి)

అగ్నేయ ఆసియా భావి ప్రవర్తనపై చర్చించే నిమిత్తం అమెరికా రష్యా, చైనాలో సహా అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేయాలని ఫ్రెంచి ప్రెసిడెంట్ డిగాల్ చేసిన సూచన ఏమాత్రం అంగీకార యోగ్యం కాదని అమెరికన్ అధికార వర్గాలవారు నిన్న రాత్రి వ్యాఖ్యానించారు

దక్షిణ వియత్నాం సమస్యను సానుకూలంగా పరిష్కరించడం అసాధ్యమన్న డిగాల్ అభిప్రాయాన్ని వారు త్రోసిపుచ్చారు ఆక్కడి సైనిక పరిస్థితి తమకు అనుకూలంగా మార్పు చెందే వరకు అంతర్జాతీయ సమావేశ ప్రతిపాదనను అమెరికా పరిశీలించ జాలదని వారు వ్యాఖ్యానించారు.

నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రెసిడెంట్ డిగాల్ అమెరికాను నిశితంగా విమర్శిస్తూ పశ్చిమ యూరోప్ పై వాషింగ్టన్ పలుకుబడి అడుగంటినదన్నారు దీనితో డిగాల్ పట్ల అమెరికా వైఖరి మరింతగా కఠినంగా పరిణమించగలదు వాషింగ్టన్ పారిస్‌ల మధ్య అభాతం స్పష్టంగా వ్యక్తమైనది

అటాంటిక్ కూటమిపై అమెరికా పలుకుబడి సన్నగిల్లడాన్ని తూర్పు యూరప్ దేశాలలో రష్యా ప్రభావం క్షీణించడంతో పోలి డిగాల్ చూపినందుకు వాషింగ్టన్ వర్గాలకు ఆగ్రహం కలిగిస్తున్నది

అయితే డిగాల్ అభిప్రాయాలతో శ్రీసు యూరప్ వాయకులలో పలువురు వ్యతిరేకిస్తున్నారన్న భావనను వ్యక్తపరుస్తు వారు సంతసిస్తున్నారు.

ముస్తాబాద్ హైస్కూలు విద్యార్థి సమితి

హైదరాబాద్, జూలై 24

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సమితి 1964-65 సంవత్సరానికి నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు.

అబ్దుల్ అజీజ్. అధ్యక్షుడు, సుధాకర్ రావు ప్రధాన కార్యదర్శి, సుధాకర్ తెలుగు కార్యదర్శి, సర్వీములు హిందీ కార్యదర్శి, హన్మంతరెడ్డి ఆంగ్ల [illegible] కార్యదర్శి మురళీధర్ రావు పత్రికా కార్యదర్శి నర్సింగరావు సాంస్కృతిక కార్యక్రమముల కార్యదర్శి శ్రీ పి. రామచంద్రయ్య సలహాదారులుగా నియమించబడిరి.

టీచర్ల పని గంటల తగ్గింపునకు ముఖ్యమంత్రి తిరస్కృతి

హైదరాబాద్, జూలై 24 (యు ఎన్ ఐ)

విద్యాసంస్థలలో విద్యాబోధనకు నిర్ణయించిన గంటలను తగ్గించవలసిందని ఉపాధ్యాయుల ప్రతినిధుల అభ్యర్థనను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తిరస్కరించారు.

కేంద్ర సలహాసంఘ విభాగాల దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం పాఠశాలలకు నిర్ణయించిన వార్షిక పని గంటలను 11 వందలనుండి 12 వందలకు ఇటీవల హెచ్చించింది. పాఠశాలల నిర్వహణ నిమిత్తం సంవత్సరంలో నిర్ణయించిన రోజుల పరిమితిని యథాతథంగా వుంచవలసిందని ఉపాధ్యాయ ప్రతినిధివర్గం సూచించింది. ఉపాధ్యాయ ప్రతినిధులు చేసిన సూచనకు ముఖ్యమంత్రి ఆమోదించలేదు. అయితే పాఠశాలలనిర్వహణకు సంవత్సరం మొత్తం మీద నిర్ణయమైన 12 వందల గంటలు అమలు జరిగితే రోజుకు నిర్ణయించిన ఐదున్నర గంటలను 5 గంటలకు తగ్గించడానికి సమ్మతి వ్యక్తం చేసారాయన.

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి ఉపాధ్యాయ ప్రతినిధులు ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు.

గత నెల 22వ తేదీనుండి పదవీ విరమణచేసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు 58 సంవత్సరాలు నిండేవరకు వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనే విషయాన్ని పరిశీలించగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి హామీ యిచ్చినట్టు ఉపాధ్యాయుల ప్రతినిధి ఒకరు తెలిపారు

ఆహార పదార్థాల ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 24 (యు ఎన్ ఐ)

మే జూలై మధ్య కాలంలో ఢిల్లీలో కొన్ని రకాల సైకిల్ ట్యూబుల ధర 30 శాతం పెరిగినది.

వప్పుధాన్యాల ధర సగటున 12 శాతం పెరిగింది చక్కెర ధర 11శాతం కెరసిన నూనె ధర 10 శాతానికి మించి పెరిగినది.

ఆకాల నూనె 16 శాతం, చేపలు, గుడ్లు ధరలు మూడు నుండి ఐదుశాతం పెరిగినది.

16 పౌనుల శిశువు

మిస్సోలా (మంటానా) జూలై 24 ఎ పి.

మిస్సోలాలో ఒక మహిళ 16 పౌనుల 4 ఔన్సుల బరువుగల మగ శిశువును ప్రసవించింది అయితే ఆకాన్పులో ఆపరేషన్ అవశ్యకమైనది

తాను 25 సంవత్సరాలుగా కాన్పులు చేస్తున్నానని తనకు తెలిసినంతవరకు ఇంత బరువుగల శిశువు జన్మించడానికిదే ప్రథమమని డాక్టర్ అన్నారు

జార్జిటౌన్‌లో భారతీయ వ్యాపారసంస్థపై బాంబు ప్రయోగం

ముగ్గురి మరణం

నలుగురికి గాయాలు

జార్జిటౌన్, జూలై 24 (పి టి ఐ)

భారత జాతీయులకు చెందిన ఒక వ్యాపారసంస్థపై నిన్నరాత్రి పెట్రోలు బాంబులు కాంబుచేయగా ముగ్గురు వ్యక్తులు మరణించారని నలుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయని ఒక పోలీసు అధికారిచెప్పాడు

జన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

కాశ్మీర్ సమస్యకు పరిష్కారమార్గం ఇక మనమే సూచించాలట

పాకిస్తాన్ పీలైనన్ని ప్రతిపాదనలు చేసి విరమించినదని అయూబ్ ప్రకటన

కరాచీ, జూలై 24 (పి టి ఐ)

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇండియా నిరాసక్తమై ప్రతిపాదనలు చేయాలని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు కోరారు

పాకిస్తాన్ గడచిన పదవత్సరాలలో ఎన్నో ప్రతిపాదనలు చేసినదని పాకిస్తాన్ నద్ధ ప్రతిపాదనలన్నీ అయిపోయాయని ఆయన అన్నారు

22 రోజులపాటు విదేశాలలో పర్యటించి నిన్ననే స్వదేశానికి తిరిగి వచ్చిన అయూబ్ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అలాఅన్నారు

వైద్యసౌకర్యాలపై మంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

చెయ్యడానికి 150 లక్షల రూపాయలను ఖర్చు పెట్టినట్టు మంత్రి చెప్పారు. అవసరాలనుబట్టి, నిధులు లభ్యం కావటాన్ని బట్టి, యింకా ఎక్కువ మొత్తాలను కేటాయించవచ్చునని ఆయన అన్నారు.

మంత్రి ప్రకటనపై సంతృప్తి చెందనందువల్ల, యీ అంశంపై అరగంట చర్చకు అవకాశ మివ్వాలని, శ్రీయుతులు మాల్కొండారెడ్డి, రామారావు అభ్యర్థించారు. దానిపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, సభ్యులు లేవదీసిన కొన్ని ప్రశ్నలను జాగ్రత్తగా పరిశీలించాలని, అప్పటి కప్పుడు సమాధానం యివ్వడానికి వీలు లేదని అన్నారు ఆసుపత్రుల అక్రమ నిర్వహణవంటి అంశాలపై అయన సభ్యుల మాటనలను ఆహ్వానించారు.

ఆసుపత్రుల పరిస్థితులు

అంతకు ముందు శ్రీ మాల్కొండారెడ్డి ప్రసంగిస్తూ ఆసుపత్రులలోని పరిస్థితులు చాలా అధ్వాన్నంగాను అసంతృప్తికరంగాను ఉన్నాయని అన్నారు. ఆసుపత్రులలో వైద్యసిబ్బంది, నర్సింగు సిబ్బంది తక్కువగా ఉన్నందువల్ల, ఆసుపత్రుల అక్రమ నిర్వహణవల్ల నే ఈ అసంతృప్తి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఆసుపత్రులలోని శిశువులను కుక్కలు ఎత్తుకుపోవడం పాలకోసం పెంకుక్కుంటూ వార్డులలోకి వచ్చిన పిల్లలు శిశువులను గాయపరచడం, వంటి వార్తలు తరచు చదువుతూన్నాం. అఫ్‌జల్ గంజ్‌లోని ప్రభుత్వ ప్రసూతి చికిత్సాలయానికి చెందిన ఇయోగైనెకాలజీ [illegible] మందులలో కల్తీ చెయ్యడంవల్లనో లేదా యాంటిబయాటిక్ అయి, శస్త్రచికిత్స చేయవలసిన అవసరం ఏర్పడుతోందని, ఇటీవల ఒక ప్రభుత్వోద్యోగి కుమార్తె పెస్టిసైడ్ ఎఫెక్టుకు గురియైనదని శ్రీ మాల్కొండారెడ్డి అన్నారు.

మంచినీటి సరఫరా

ఓవర్ హెడ్ టాంకులనుండి ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి సరఫరా చేస్తున్న త్రాగే నీరు పరిశుభ్రంగా ఉండటంలేదని, యీ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చామని శ్రీ మాల్కొండారెడ్డి చెప్పారు.

నర్సింగ్ సిబ్బంది

ఆసుపత్రులలోని నర్సింగు సిబ్బందిని గూర్చి ప్రస్తావిస్తూ 1,656 విస్తృతివల్ల, నర్సులు రోగులపట్ల ఎక్కువ శ్రద్ధ చూపించలేరని ఆయన అన్నారు.

మేల్ నర్సుల కొత్తనియామకాన్ని నిలిపి వేసినప్పటి నుండి ప్రస్తుతం పనిచేస్తున్న మేల్ నర్సులకు ప్రమోషన్లు యివ్వటం లేదనిఇది అన్యాయమనియనిఅన్నారు. నర్సుల కొరతను తొలగించటానికిగాను మేల్ నర్సులను నియమించ కాదనే విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ల కార్యభారం చాలా ఎక్కువగా ఉంటోందని, ఆసుపత్రినిర్వాహణ పాలనా వ్యవహారాలు, బోధన వంటి బాధ్యతలతోవారు తమకాలాన్ని రోగులకు వినియోగించలేక పోతున్నారని ఆయన అన్నారు

మందకొడితనం

ఆసుపత్రులలోని కేజువాలిటీ వార్డులలో పని మందకొడిగా సాగుతోందని శ్రీ టి యస్ రామారావు అన్నారు

ఎక్కువ ఆసుపత్రులలో తగినంత ఆక్సిజన్ వాయువు నిల్వ ఉంచటంలేదని దీనివల్ల అనేకమంది రోగులు ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. గర్భకోశ వార్డులలోను జనరల్ వార్డులలోను రోగుల పట్ల చాలా తక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని ఆసుపత్రులలో అక్రమాలు పరిపాటి పోయిందని శ్రీ రామారావు అన్నారు

సభ్యులు లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం అన్నదానికి సిద్ధపడి [illegible] లను దృష్టికి తీసుకు[illegible] వాటిని పరిష్కరించగలమని మంత్రి తన ప్రసంగంలో చెప్పారు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో [illegible] ఒకటి పరిష్కరించి చెప్పుకొచ్చారు. శ్రీ మాల్కొండారెడ్డి [illegible] ఏర్పాటు జరిగినదని ఇవి [illegible] చాలా మెరుగైనదని మంత్రి అన్నారు

ఆగస్టు 24 నుండి నాలుగు రోజులు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 24 (యు ఎన్ ఐ)

ఆహారధాన్యాల ధరలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఆగస్టు 24నుండి 28వరకు దేశవ్యాప్తంగా ప్రజోద్యమం సాగించాలని సిపిఐ కమ్యూనిస్టు (మితవాద) పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే పేర్కొన్నారు.

అనేకమంది వలంటీరు దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆఫీసులవద్ద రిజర్వుబ్యాంకు శాఖల ముందు ఐదు ప్రధానపై వేట్ బ్యాంకులముందు ధాన్యం మండీలవద్ద [illegible] స్టాక్ ఎక్స్ఛేంజీలు, మిలియోనీర్ వర్తకవాణిజ్య కేంద్రాలవద్ద పికెటింగు చేస్తారని ఆయన అన్నారు.

ఈ ఆందోళన శాంతియుతంగా సాగుతుందని ఆయన నొక్కి చెప్పారు

ప్రజలకు తిండి పెట్టలేని ప్రభుత్వం అధికారంలో ఉండకూడదని ఆయన అన్నారు.

ఈ ఉద్యమం ఈ లక్ష్యాలతో సాగుతుంది-

ఆహారధాన్యాల, తదితర అవసరవస్తువులన్నీ పరపరిధిగ పరిఫరా అయ్యేలా చూడడం.

ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోని కార్మికుల వేతనాలు, కరువుభత్యం హెచ్చించడం వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలు నిర్ణయించడం.

అక్రమ నిల్వలను, నిల్వదారులను కనుక్కొని ప్రభుత్వానికి పట్టిఇవ్వడం

స్వార్థపరులైన మితవాద అభివృద్ధి నిరోధకుల పెరుగుదలను అరికట్టడం.

ఆహారధాన్యాల వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయించడం.

బ్లాక్ మార్కెటీర్లకు మరణశిక్ష సముచితం

మద్రాస్ అసెంబ్లీలో ప్రతిపక్షపక్షాల సూచన

మద్రాస్ జూలై 24 యు. ఎన్ ఐ

ఆహారధాన్యాల అక్రమనిల్వదారులకు బ్లాక్ మార్కెటీర్లకు మరణశిక్ష విధించాలని మద్రాస్ అసెంబ్లీలో డియం కె. పక్షుడొకరు నేడు సూచించారు.

రహస్యంగా దాచినధాన్యమే అక్రమనిల్వలకు బ్లాక్ మార్కెట్‌కు కారణమని అందుచే వారిపై కూడా కఠిన చర్యలు గైకొనాలని మరో ప్రతిపక్షపక్షుడు సూచించారు.

ప్రజాస్వామ్యం న్యాయ పరిపాలనలో మరణశిక్షను విధించే అవకాశం లేదని చట్టాలకు అనుగుణంగామాత్రమే అది సాధ్యమనీ పరిశ్రమలమంత్రి తమ సమాధానంలో వివరించారు

కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్

హైదరాబాద్, జూలై 24

ఈనెల 17వ తేదీన సెంట్రల్ కోఆపరేటివ్ ఇనిస్టిట్యూట్‌లో 1964-65 సంవత్సరానికి శైక్షణిక సంఘ ఎన్నికలు జరిగి ఉపాధ్యక్షుడు శ్రీ వి. వ్యాస మందర్ రావు (పోటీలేకుండ ఎన్నికైనారు) కార్యదర్శి శ్రీయస్ కేశవరెడ్డి సహాయ కార్యదర్శి శ్రీయం వీ హనీఫ్ కోశాధికారి శ్రీ కె శివకుమార్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ కృష్ణదాస్ యం పాక్రీడారంగ కార్యదర్శి శ్రీ యం మల్లయ్య.

సమాజాభివృద్ధి శాఖ మంత్రుల సమావేశం

(1వ పేజీ తరువాయి)

పరమని ఆయన అన్నారు

కేవల ఒక లక్ష్యాన్ని పెట్టుకొని కూర్చోవడం కాకుండా ఆచరణాత్మకంగా భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు

గ్రామాలలో అధిక సంఖ్యాకులు కనీస [illegible] ప్రయోజనాలు పొందేటట్టు చూడాలని అందుకు కారణం ఆర్థికాభివృద్ధి మానవిక దైన్యతగా పరిణమించడమేనని ఆయన అన్నారు. ఏ పథకాన్ని అమలుపరచడానికైనా ఈ యదార్థాలను దృష్టిలో పెట్టుకోవాలని ఆయన సూచించారు

పరాయణతీరాజ్ ఉద్యమాన్ని రాజకీయాలకు దూరంగాఉంచాలని చెపుతూ గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో అన్ని రాజకీయపార్టీలకతీతంగాపనిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు

సమాజాభివృద్ధి కార్యక్రమాలు ప్రయోజనాలు గ్రామాలలోని ఉన్నతి తరగతులవారికే పరిమితమైనాయని కింది తరగతులవారికే మిత్ర యోజనాలు పరిధించడంలేదని ఆయన అంగీకరించారు

సమాజాభివృద్ధి కార్యక్రమం సఫలానికి నిజమైన స్ఫూర్తి కలగాలదని శ్రీ డి అన్నారు

సమావేశం ప్రారంభానికిముందు అంతా మౌనంగా నిలిచి నివాళి స్మృతి శ్రద్ధాంజలి ఘటించారు.

వరంగల్ ప్రాథమిక పాఠశాల మిడిల్ స్కూల్‌గా మార్పు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూలై 24

ఇంతవరకు ప్రాథమిక పాఠశాలగా ఉన్నమండిబజార్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శేషం వెంకయ్య ఈనెల 16వ తేదీన ప్రారంభోత్సవంజరిపారుఉపాధ్యాయిని శ్రీమతికరుణ బుల్ బుల్ ప్లాన్ విద్యార్థినులచేతబ్యాండగానసంపామూహికవృత్తాలు చేయించారు. కప్పువిద్యార్థులు వివిధ క్రీడలు ప్రదర్శించారు.

తరువాత తలిదండ్రులను సమావేశపరచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యా శాఖాధికారిని పరిచయం చేసారు. శ్రీ శేషవెంకయ్య ప్రసంగించారు

తరువాత పేరెంట్స్ కమిటీ సభ్యులు ఇతరులు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ మృత్

నోటీసు

సికిందరాబాద్‌లో పోచమ్మమందిరం వీధిలో 6987 నెంబరు (కొత్త నెం 3-2-327) భవనాన్ని ఉప్పల లింగయ్య (తండ్రి సుబ్బయ్య), ఉప్పల అన్నపూర్ణమ్మ (భర్త కీ॥ శే॥ సుబ్బయ్య) తదుపరి చంద్రకళాతమ్మ (భర్త సికిందరాబాద్ వాస్తవ్యులు వెంకటరమణయ్య)గార్ల నంచి కొనదానికి వాక్కులుంటు ఒప్పందం చేసుకుని బయానా కూడా తీసుకున్నారు ఓ ఎస్ నెం 14-19-1లో అప్పటి సికిందరాబాద్ జిల్లా జడ్జి వారి పైలులోవున్న డిక్రీ వారసులు మినహా ఎవరికీ యిదానికి సదరు ఆస్తిపై హక్కులేదనీ వున్నట్లయితే, దిగువ సంతకం చేసినవారిని 2-8-1964 లోగా తమ హక్కులకు సంబంధించిన డాక్యుమెంటులతో సహా కలుసుకోవాలి. లేదా యిలాంటివి లేని పక్షంలో వ్యవహారం పూర్తి చేసుకోబడును గడువుతర్వాత వచ్చే ఆక్షేపణలు తెలియవు.

(సం) ఎమ్. సూర్యగుప్త
అడ్వకేటు

6995 కలాసిగూడా
సికిందరాబాద్, 24-7-64.

(అర్. 1301)

కావలెను

పైపిస్టు, లీజుమీదగాని, కిరాయికిగాని పనికి

ఇంగ్లీషు హిందీ, తెలుగు వచ్చిన చురుకైన పైపిస్టు (పురుషులు లేక స్త్రీలు). పార్ట్‌టైమ్ లేదా ఫుల్ టైము మంచిజీతం. 8నుంచి 9 గంటలమధ్య లేక 3 నుంచి 7 గంటల మధ్య వచ్చి కలవండి.

హైదరాబాద్ - సికిందరాబాద్‌ల మధ్య లీజుకుగాని. కిరాయికిగాను శాంపోండ్, గరాజ్‌వున్న చిన్నబంగళా కావాలి. కిరాయి వెలకు రు. 150/ వివరాలకు.

స్వామీజీ

మెగ్నటిక్ బాలు, జ్యోతిశ్శాస్త్రవేత్త 3-4-491/1, బర్కత్‌పుర, లింగంపల్లి క్రాస్‌రోడ్ (రెడ్డి మహిళాకళాశాలవద్ద)

సెంట్రల్ రైల్వే నోటీసు

1964 ఆగస్టు 1వ తేదీ నుంచి, 320 ఎగువ కాజీపేట, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు, కాజీపేట-సికిందరాబాద్ స్టేషన్ వదుమ దిగువ తెలిపిన కొత్త సమయాలలో నడుపబడును. సికిందరాబాద్, కాజీపేటలలో

సమయాలు	వెళలు
కాజీపేట	బ॥ వ. 2-35
ఆలేరు	బ॥ వ. 3-45
సికిందరాబాద్	చే॥ వ 5-30
	బ॥ వ 6-05

సెంట్రల్ రైల్వే నోటీసు

1-8-1964 తేదీ నుంచి అరంభించే ప్రయాణాలన్నిటికీ మూడవ తరగతి టిక్కెట్లు, రెండవ తరగతి రిజర్వేషను 15 రోజుల ముందుగా గాకుండా, 10 రోజుల ముందుగా మాత్రమే చేయబడుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది

ఉబ్బసం-దగ్గు

మందులేకుండా నయం చేయబడును.

బాంద్రా బొంబాయినుంచి అశ్రఫ్ భాయ్ హైదరాబాద్‌కు వచ్చారు వీరు తెలిసి వారికి రంధ్రం చేయడం వ్యాధి మందు అవసరంలేకుండా ఉబ్బసం, దగ్గులకు శాశ్వతమైన చికిత్స చేస్తారు వేలాదిమంది లాభంపొందారు అవసరమున్నవారు సద్వినియోగం చేసుకోండి వీరు 30-7-64వరకువగరంలో వుంటారు

అశ్రఫ్ భాయ్,
రూము నెం 4 అజీజియా హోటల్ నాంపల్లి (స్టేషన్ రోడ్, హైదరాబాద్)

(B A.P.)

వెలం ప్రకటన

మోటార్లు, ఫానులు, హాట్ ప్లేట్ ఐరన్ బ్లాడ్ స్విచ్‌లు పైన్లు మొదలైన పనికిరాని ఎలక్ట్రికల్ సామగ్రి 27-7-64 వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాదు ఎస్ గార్డ్స్‌లోని 10-2-8 నం. గృహంలోగల ఎలక్ట్రికల్ ఇంజనీరు (సాధారణ) కార్యాలయంలో వేలం వేయబడును.

నిబంధనలు, వస్తువుల స్థితిగతులు మొదలైన వివరాలు పై కార్యాలయం నోటీసు బోర్డులో తెలియజేయబడును.

సం ఎలక్ట్రికల్ ఇంజనీరు (సాధారణ)
పి. డబ్ల్యు. డి హైదరాబాదు.

వాణిజ్య భూమి

బొంబాయిలో మొగలాయి జరిల్లా పత్తి ధర పెరుగుదల

బొంబాయి జూలై 24

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో పెద్దమొత్తాలలో వ్యాపారంతో ధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి అయితే రానురాను నెంచరి మిల్స్ వాటాల ధరలు దూరిచూపగా చుకుగా ముందుకు సాగాయి కాని ముగింపు ధరలు గ్రామం ఇంచుమించు క్రిందటి ముగింపుధరలస్థాయిలోనే ఉండిపోయాయి

ముగింపుధరలు (జూలై 24)

కాటన్ ఆరియారి 64-50 ఇండియన్ బరన్ 25-50, బొంబాయి డైయింగు 67-40; సెంట్రల్ ఇండియా 92-00; సెంచరి 605-50; ఇండియాయు సైకెడ్ అర్జనరీ .9-36, ఇండియా యునైటెడ్ డివర్డ్ 2-36, కోహినూర్ 325-00. స్టాండర్డ్ 632-00; స్వదేశి 247-00, అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 152-50, బేలాపూర్ సుగర్స్ 219-00, బొంబాయి బర్మాపాతది 55-30; బొంబాయి పెట్రోల్ 3-36; ఇండియన్ కాపర్ 3-28; సేషనల్ రేయాన్స్ 358-00; హిందూ మోటార్స్ 18-16, ప్రీమియర్ ఆటో 101—50 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 180-00, సిండియా 15-48, కాకా కెమికల్ 18-64; కాకాలోకోమోటివ్ 288-50; వోల్టాస్ 250-50; ముకుంద్ 17-80; ఫటాక్ 180-00, కాకామిల్స్ 68-50; ఒరిస్సా సిమెంట్స్ 11-92; శివరాజ్‌పూర్ 16-52, కాకాఆయిల్స్ 68-00; వాల్‌చంద్‌నగర్ 150-50; విమల్ 241-00.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, జూలై 24

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారంసమీ జరగలేదు ఎక్స్ఛేంజీ పోజరైన కొద్దిమంది సభ్యులు సంకంపెనీ వాటాలలోనూ బేరాలు చేయడానికి ఆసక్తి చూపలేదు

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, జూలై 24

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం చాలా మందకొడిగా సాగింది. మూడు కంపెనీల వాటాలలో మాత్రమే వ్యాపారం జరిగింది.

టెక్‌స్టైల్స్‌లో కాకాఇండియా విస్కోజ్ వాటాల ధర 2-75. ప్లాంటింగ్స్‌లో కన్సాలిడేటెడ్ కాఫీ వాటాల ధర 10 పైసలు తగ్గగా మిశ్రమ జాబితాలో ఆశోక్ లీల్యాండ్స్ వాటాల ధర క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉంది.

ముగింపుధరలు (జూలై 24)

దక్కన్ సుగర్స్ 12-05, భూపాల్ టెక్ 2-30 కొచ్చిన్ మలబార్స్ 6-35, కన్సాలిడేటెడ్ కాఫీ 28-40 కొక్కర్ లాపిన్సాలీ 2-55, పెరియకరమలై 3-48, లక్ష్మి 188-25, సౌత్ ఇండియా విస్కోజ్ 115-25, తిరువాన్కూరు రేయాన్స్ 20-47, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 20-05, ఆశోక్ లీల్యాండ్స్ 6-75; కాల్మియా సిమెంట్ 12-50, ఇండియా సిమెంట్ 5-44; మెట్టూరు కెమికల్స్ 14-26

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, జూలై 24

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం నేడు చాలా పరిమితంగా ఉండి ఇంచుమించు అన్ని జాబితాలలోని వాటాల ధరలు క్రమబద్ధం లేకుండా హెచ్చు తగ్గులుగా సాగి మొత్తంమీద వ్యాపారం స్వల్పంగానూ, సంకుచితంగానూ జరిగింది

ముగింపుధరలు (జూలై 24)

ఇండియన్ బరన్స్ 25-46, టెక్‌స్టైల్ మెషినరీ 26-20; గెస్ట్ కీన్ విలియమ్స్ 28-00; ఇండియన్ కాలర్స్ 8-29 బుర్రాకూర్ కొగ్గు 15-75, హారా జవపవార 15-94; బిల్లా జవపవార 32-12, టిరియంట్ పేపర్ 34-00; శ్రీ గోపాల్ పేపర్ 24-91, డన్‌లప్ రబ్బర్ 32-37; హిందూ మోటార్స్ 18-12, ఇండియన్ అల్యూమినియమ్స్ 30-12; ఇండియన్ కేబుల్స్ 35-25, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 11-31; కేశోరాం ఇండస్ట్రీస్ 26-50; టెక్ కెమికల్ 10-19, కైపూర్ ఉద్యోగ్ 11-00; ఒరిసా సిమెంట్ 14-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, జూలై 24

బొంబాయి నూనెగింజల మార్కెట్ (రెడీ)లో గత కొద్దిరోజులుగా పెరుగుతూ వచ్చిన ఆముదాలు ఆముదం ధరల పెద్ద ఎత్తున తగ్గిపోయాయి తమ ఎగుమతి ఒప్పందాలను నిర్వహించుటకు మిత్తం ఈ మధ్య ఖాళీ అవుతున్న కొనుగోలు సాగించిన మిల్లింగు కంపెనీలు తమ కొనుగోలును నిలిపివేశాయి. ఆముదాల (మద్రాసు) రెడీ ధర 41-00 నుండి 40-00 కు కమర్షియల్ ఆముదం ధర 18-00 నుండి 17-40కు తగ్గిపోయాయి. వేరుశెనగ ధరమాత్రం నిలబడింది వేరుశెనగ రెడీ ధర 64-00, వేరుశెనగ మూవ 26-20 బాయిదామా మార్కెట్‌లో ధరల నిష్పత్తిక అలాగేఉంది.

ఆవిసెలు (పెట్టెంబరు) ముగింపు 44-78, రెడీ 47-75.

హైదరాబాద్

జూలై 24

రెడీధరలు: వేరుశెనగ మూవ 26-25, వేరుశెనగ 1-0-00, ఆముదాలు 82-00 [illegible] 17-00 [illegible] వేరుశెనగ తెలకపిండి 21-62

ప్రత్తి మార్కెట్

బొంబాయి

జూలై 24

నేడు బొంబాయి ప్రత్తి (వాయిదా) మార్కెట్‌లో ధరలు మరింత పెరుగుదల చూపాయి. మొత్తం మీద 15వేల బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ. సి. సి. మొగలాయి జిల్లా (ఆగస్టు) ప్రారంభం 741-50 ముగింపు 744-75.

రెడీధరల మార్కెట్ నేడు మూయబడి ఉన్నది.

బొంబాయి మార్కెట్

శుక్రవారం జూలై 24

బులియన్ కెండిరెడ	268-50
పుడమ	87-00
పాదరసం	2500
కర్పూరం	82-00
అవంగాలు	295-00
రాగితుక్కు	650
సీసం	275
తగరం	297

నూనెగింజలు రెడీ

వేరుశెనగ పెద్దది	64-00
నిజాం	65-00
కోరమాండల్ రెడి	66-75
ఆవిసె పెద్దవి	47-75
చిన్నవి	46-50
ఆముదాలు (మద్రాసు)	40-00
పెద్దవి	49-00
వేరుశెనగమూవ రెడి	26-20
ఆవిసెమూవ	19-80
ఆముదం మొదటిరకం	19-00
రెండవ రకం	17-40
కొబ్బరిమూవ	19-50
మిరియాలు	185-0

రుణం మంజూరులో సంవత్సరాల జాప్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

ఏబీరులోని సెయింట్ థెరెసా కళాశాలకు రుణం మంజూరుచేయడంలో మూడు సంవత్సరాల ఆలస్యం జరిగినట్టు ముఖ్యమంత్రి శ్రీ రామ్ ప్రభూవందరెడ్డి నేడు శాసన మండలిలో ప్రకటించారు.

శ్రీ సి హెచ్. సుబ్బారావు చౌదరి ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడంవల్ల రుణం విషయంలో ఆలస్యం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

1964 జూన్‌లో రుణాన్ని మంజూరు చేయడానికి కేంద్రం అంగీకరించినట్టు కాకా సమాచారంవల్ల వెల్లడైనదని కూడా ఆయన చెప్పారు.

సికిందరాబాద్‌లో ఎంగా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 24

కలరా సోకిన ముగ్గురు వ్యక్తులను నేడు సికిందరాబాద్ అంటువ్యాధుల ఆస్పత్రిలో చేర్చించారు వీరి వ్యాధి కలరా అని, పరీక్షచేసి తేల్చారు బుధవారంనాడు ఉదరవ్యాధి సోకిన మరో ఇద్దరు రోగులను వీరు రోజు కుంటున్నారు. ఆస్పత్రిలో చేర్చించారు ఇప్పుడు మొత్తం 12మంది ఈ వ్యాధికి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

నగర మునిసిపల్ కార్పొరేషన్ సికిందరాబాద్ డివిజన్ ఆరోగ్యశాఖాధికారులు ఈ వ్యాధిసోకిన ప్రాంతాలలోనూ గుడిసె వాడలలోనూ నివసించే వసలకు టీకాలువేసే కార్యక్రమాన్ని త్వరితగతిన చేశారు దోమల నిర్మూలన దళంవారు, దోమలు ఎక్కువగా మునిసిపల్ ప్రదేశాలలో డి. డి. టి. చల్లుతున్నారు

కలరాసోకిన ప్రాంతాలనుండి నగరంలో రేపు సోమవారం జరిగే మాత పూజ ఉత్సవాలకు అనేకమంది ప్రజలు తరలి రాబోతున్న దృష్ట్యా నగర ఆరోగ్యశాఖ అదనపు డాక్టర్ గోవిందరామన్ నగరంలోని పత్రాలు మొదలైనవానిని తనఖీ చేస్తున్నారు.

చౌక దుకాణాలపై ఫిర్యాదుల దర్యాప్తుకు 'కంట్రోల్ రూమ్'

హైదరాబాద్, జూలై 24

బియ్యం, చక్కెర, గోధుమ పంపిణీలో అక్రమాలను గురించి వచ్చే ఫిర్యాదులను పరిశీలించే నిమిత్తం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "కంట్రోల్ రూం" ఏర్పాటు చేస్తున్నారు

జాయింట్ కలెక్టర్ శ్రీ వేదవ్యాస్ నేడిదీనియాన్ని ఇక్కడ తెలియజేశారు

రెవిన్యూ అధికారులు పోలీసులు కలిసి ఫిర్యాదు చేసిన వెంటనే దర్యాప్తు జరుపుతారు అరోపణలు వెంటనే తక్షణం చర్య గైకొంటారు.

"కంట్రోల్ రూం"కు ఒక వ్యాన్, టెలిఫోన్ సౌకర్యాలు కల్పిస్తారనీ, ఎవరైనా టెలిఫోన్ ద్వారా అక్రమాలను గురించి తెలియజేయవచ్చునని ఆయన చెప్పారు

నగరంలో టెలిఫోన్ నంబర్ల మార్పు

హైదరాబాద్ జూలై 24

గోల్కొండ, పద్మనగర్, కార్ఖానాలలో కొత్తగా టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు ఏర్పాటు చేస్తున్నారుగనుక, నగరంలో అనేకమంది టెలిఫోన్ నంబర్లు మారాయి ఈమార్పులను ఆయా టెలిఫోన్ చందాదార్లకు హైదరాబాద్ జిల్లా టెలిఫోన్స్ మేనేజర్ తెలియపరిచారు ఈకొత్తటెలిఫోన్ ఎక్స్ఛేంజీలు వచ్చే ఆగస్టు మొదటి తేదీ నుండి పని చేయడం ప్రారంభిస్తాయి. అందు వలన మారిన టెలిఫోన్ నంబర్లుకూడా ఆగస్టు 1 నుండే అమలులోనికి రానున్నవని టెలిఫోన్స్ మేనేజర్ ప్రకటించారు.

ఈ టెలిఫోన్ నంబర్ల మార్పులతో కూడిన హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ జూలై 1964 సంచిక ప్రతులు జూలై 30 నుండి అమ్మకానికి సిద్ధంగా వుంటాయి. ఈ డైరెక్టరీ ప్రతులు '3'తో ప్రారంభమయ్యే నంబర్లుకల చందాదారులకు సైఫాబాద్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద; '4'తో ప్రారంభమయ్యే నంబర్లుకల చందాదారులకు గౌలిగూడా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద, '7'తో ప్రారంభమయ్యే నంబర్లుకల వారికి సికిందరాబాద్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద అత్యవసరమైతే చందాదారులు తమ పాత డైరెక్టరీని వారసు యిచ్చి వేసి కొత్తడైరెక్టరీని తీసుకోవచ్చును.

నగరంలో ప్రైవేట్ డిటెక్టివ్ సంస్థ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

దర్యాప్తు-భద్రతాశాఖ అనేపేరుతో ఒక కొత్త కంపెనీని హైదరాబాద్‌లో రిజిస్టరు చేశారు ఇలాంటి ప్రైవేట్ డిటెక్టివ్ కంపెనీ రాష్ట్రంలో ఏర్పాటు కావడం ఇదే ప్రథమం మొత్తం దేశంలో ఇది రెండవది

మాజీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ, యస్. శామేశ్వర్ వుత్ ఈ కంపెనీకి మేనేజింగు డైరెక్టరు శ్రీ టి. భాస్కర్ రావు చైర్మన్

ఇన్వెస్టిగేషన్స్ సర్వే పారిశ్రామిక సంస్థలలో కార్మికోద్యమాలకు సంబంధించిన వివాదాలు ప్రైవేటుడిటెక్టివ్ దర్యాప్తు పాత్రం సేకరణ మొదలైన కార్యక్రమాలు ఈ కంపెనీ నిర్వహిస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ భాస్కర్ రావు నేడు ఇక్కడ ప్రకటించారు.

కార్మిక వ్యవహారాలపై ప్లానింగ్ కమిషన్‌కు సలహాసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ జూలై 24 (పి టి ఐ)

కార్మిక సంబంధ ప్రణాళికలో సేవలనిచ్చే కార్మిక ఉపాధి కల్పనల కార్యక్రమాలపై ప్లానింగు కమిషన్‌కు సలహా యివ్వడానికి త్వరలో ఒక కార్మిక సంప్రదింపుసంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని తలుస్తున్నది కార్మిక ఉపాధి వ్యవహారాలను చూస్తున్న పానీగ్రహి కమిషన్ సభ్యుడు డాక్టర్ వి కె ఆర్ వి రావు ఈ సంఘానికి అధ్యక్షుడుగా వుంటారు ఈ కార్యక్రమాలకు ప్లానింగు కమిషన్ చేసే కేటాయింపుల పరిధుల ఈ పథకాలను పరిశీలించి, ప్రాధాన్యక్రమాన్ని ఈ సంఘం సూచిస్తుంది

ప్రభుత్వం, యజమానులు నియోగించిన ప్రతినిధులు కలసి త్రైపాక్షిక సంఘంగా ఇది ఏర్పాటవుతుంది ఒక అర్థిక కార్యక్రమ పథకం కొందరు పారిశ్రామిక సంబంధాలతో నిమిత్తమున్నవారిని కూడా ఈ సంఘంలో చేర్చుకుంటారు

పాలన ప్రణాళికలో 2 కోట్ల 81 లక్షల మంది ఉద్యోగావకాశాలు కలిగించాలని కార్యక్రమాలు రూపొందించారు మూడవ ప్రణాళికలో 1 కోటి 70 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కలిగించడం లక్ష్యంగా వున్నది వచ్చే ప్రణాళికలో 3 లక్షలమంది వృత్తివిద్య వారికి సాంకేతిక శిక్షణయివ్వాలని నిర్ణయించారు

మూడవ పంచవర్షప్రణాళిక కాలంలో లక్ష్యించిన మేరకు ఉద్యోగావకాశాలను కల్పించలేకపోవడం తప్పదని ఇక్కడి అధికార వర్గాలవారు అంటున్నారు

ఆగస్టు నుండి సహకార సంఘాల నూతన శాసనం అమలు

హైదరాబాద్ జూలై 24

సహకార సంఘాల నూతన సమగ్ర చట్టం ఆగస్టు నెల 1వ తేదీ నుండి అమలులోనికి రానున్నదని మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు శాసన మండలిలో ప్రకటించారు

సహకార సంఘాల శాసనం అమలులోకి రావడంతో ఆప్కాబ్ పరిధిలో దక్షిణ కోస్తా రాష్ట్రాలలో గానూ శ్రీ, నెల్లూరు మొహిసిన్ డ్రీన్ ప్రతిపాదించిన ఉత్కృష్టాన్ని పురస్కరించుకొని శ్రీ రామస్వామి పై విధంగా చెప్పారు చట్టం క్రింద నిబంధనలకు రూపొందించడంలో కొంత వ్యవధి పట్టినదని చట్టాన్ని అమలులోకి తీసుకురావడంలో అలాగే జాప్యానికి అదే కారణమని మంత్రి వివరించారు.

58 సంవత్సరాల —అసమాన అభివృద్ధి

మీ సహకారానికి కృతజ్ఞతలు. 1906 లో నెలకొల్పబడిన కెనరా బ్యాంకు, నేడు

సగర్వమైన స్థానాన్ని భారతీయ బ్యాంకింగ్ రంగంలో సంపాదించుకుంది అచంచలమైన మీ నమ్మకం దేశప్రజల సౌభాగ్యానికి ఉన్నతస్థాయిలో సేవ చేయాలని కెనరాబ్యాంకును పురికొల్పుతోంది. కెనరా బ్యాంకు తన ఖాతాదార్లు, వారి అవసరాలు సమాజం దాని ప్రయత్నములు, దేశం — దాని ఆర్థికాభివృద్ధికి చేయూత నిచ్చింది.

బ్యాంకు మాత్రమేకాని బ్యాంకు



ప్రపంచమంతటా ప్రతినిధులున్నారు

బ్యాంకు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం

ఇండియాలో 235 కు పైగా బ్రాంచీలు వున్నాయి

కెనరా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం : మంగుళూరు. అడ్మి. కార్యాలయం : బెంగుళూరు

Firestone

ఫైర్‌స్టోన్

ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్లు

ఎంత బరువునైనా-ఎచ్చటికైనా గొనిపోవును



ఫైర్‌స్టోన్ ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్లను ట్రక్కు పడిపేరారు ఎల్లచోట్లా ఎన్నుకుంటారు. ఖర్చు తక్కువ వయగు పట్టణాలయందు, పల్లె ప్రాంతాలందు సర్వీసుకు అనుకూలం. అభివృద్ధి కరమైన ట్రెడ్ సమూహాలు అరుగని నిరాఘాటంగా పడ వగల చారవు బాడీతో నిర్మితం. తొడగుట అసగా అవసరైనది గాని రిట్రేడ్ చేయబడినదిగాని అధిక మైలేజి పడకుండ పడు కూర్చును-అదే మీ సొమ్మును ఆదాచేస్తుంది.

ఫైర్‌స్టోన్ శ్రేష్ఠతకు, సేవకు మీ గుర్తు

3వ వారం!
వెంకటరమణ వారి
బాలనాగమ్మ
(సరికొత్త కాపీ)
ఎన్. టి. రామారావు ఎస్ వి రంగారావు, రేలంగి, అంజలి, రాజసులోచన
దర్శకత్వం: వేదాంతం సంగీతం: టి. వి. రాజు
రాజేశ్వర్ — సికిందరాబాద్
3 ఆటలు: 2-00, 6-00, 9-30
— ఎస్. ఎస్. వి. పి రిలీజ్ —

51వ సంయుక్త వారం!
అతి రమణీయమైన పౌరాణిక కథ
అతి మధురమైన గానసుధ
నాగమనమలు
శ్రీకృష్ణుడు
రాధ
బాద్
6-15, 9-30

నిర్మాణం
ప్రపంచంలోకెల్లా పురాతన స్మారక చిహ్నమైన పింక్స్, తాజ్‌మహల్‌ను తలపించేలా 5000 సంవత్సరాలకు పైగా విశ్వంగా నిలిచివుంది. ఎందుకంటే, శాశ్వతంగా వుండే ఇట్లు నిర్మించడమే కారణం.
శాశ్వతంగా
పునర్నిర్మించబడినవి
ఏనుగు మార్కు రీబిల్టు టైర్లు
డెక్కన్ టైర్ రీట్రేడింగ్ కం.
పోస్టుబాక్సు నెం 123, రాజీగుండ్, సికిందరాబాద్
ఫోన్: 72677, 72733 74196
తంతి: TYRETREADS
పుష్పకాలనీ, హైదరాబాద్.
ఫోన్: 34866 . 43859

శుభవార్త!
సనత్‌నగర్, బంజారాహిల్స్, పంజగుట్టలలో నివసిస్తున్న వారి సౌకర్యార్థం ఆరంభించబడింది
క్రాకరీ కార్నర్
పంజగుట్టరోడ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ వద్ద
హైదరాబాద్
సరసమైన ధరలపై
క్రాకరీ-నావల్టీలకు
మావద్దకు విచ్చేయండి
(JP)

నేడే చూడండి! నేడే చూడండి!
మహాంతాళి జనతకు ప్రత్యేక ఆకర్షణ
బి. ఎ. ఎస్ ప్రొడక్షన్స్ వారి
* భీష్మ *
నిర్మాత దర్శకుడు బి.ఎ.సుబ్బారావు సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
ఎన్. టి. రామారావు అంజలీదేవి గుమ్మడి రేలంగి, జి వరలక్ష్మి
అలంకార్ — సికిందరాబాద్
రోజు 2-30, 6-00, 9-30 —పూర్ణా రిలీజ్—

అమెరికా ప్రయోగించిన గస్తీ ఉపగ్రహాలు

వాషింగ్టన్, జూలై 24

అణు పరీక్షలను కనిపెట్టే రెండు కృత్రిమ ఉపగ్రహాలను, ఒక చిన్న వ్యోమ నౌకతోపాటు అమెరికా ప్రయోగించింది. ఒకే రాకెట్‌తో ప్రయోగించబడిన ఈ ఉపగ్రహాలు విజయవంతంగా భూ ప్రదక్షిణలు చేస్తున్నట్టు వైమానిక దళ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ రెండు ఉపగ్రహాలను సెంట్రిలు (గస్తీ ఉపగ్రహాలు) అంటారు. ఇవి ఒకదానికొకటి 180 డిగ్రీల ఎడంగా (సుమారు 57 000 మైళ్ళు)లో తిరుగుతున్నాయి. డెలిమిట్ పరీక్షలు బాగా పనిచేస్తున్నాయని ఆ ప్రతినిధి అన్నాడు.

ఈ గస్తీ ఉపగ్రహాలను అట్లాస్-ఎజీనా రాకెట్‌తో కేప్ కెన్నెడీ (ఫ్లారిడా) నుంచి ప్రయోగించారు. ఉపగ్రహం బరువు నాలుగున్నర టన్నులు. ఇది టాన్ ఎలెన్ రేడియేషన్ బెల్టులో సహజ రేడియో ధార్మికత కన్నా కొలుస్తుంది.

చాలా ఎత్తులో కోడిగుడు ఆకారంలో కనబడే నీటి తుంపరలను వర్తులాకారానికి రిమోట్ కంట్రోల్ ద్వారా పరిచేయటం జరిగింది.

ఆదివారంనాడు న్యూక్లియర్‌లోని ఒక భూతల కేంద్రం, ఒక ఎలక్ట్రానిక్ సంకేతాన్ని పంపించింది దీని సహాయంతో ఈ గస్తీ ఉపగ్రహాలలోనిచిన్న మోటారు ఆంటుకొన్నది. దానిప్రేలుడుతో అండాకారపు కక్ష్య వర్తులాకారానికి మారింది. శుక్రవారంనాడు జరిగిన ఇదేరకం తంత్రంద్వారా ఈ గస్తీ ఉపగ్రహాలు ఒకదానికొకటి 1,00 000 మైళ్ళ ఎడంగా ఎదురెదురుగా పయనించేట్టు చేయటం జరిగింది.

ఈ రెండు గస్తీ ఉపగ్రహాలు అణు ప్రేలుళ్ళవల్ల ఉత్పన్నమయ్యే ఎక్స్‌రే గామా న్యూట్రాన్ రేడియేషన్ వంటి సమాచారాన్ని సేకరించి ఎలక్ట్రానిక్ యంత్రాలద్వారా భూతల కేంద్రాలకు ప్రసారం చేస్తాయి. భూమికి 10 కోట్ల మైళ్ల ఎత్తులో పలి సమాచారాన్నంతా అని పంపుతాయి

గత అక్టోబరులో "అమెరికా పంపిన ఇటువంటి రెండు ఉపగ్రహాలు ఇప్పటికీ ఈ రకం సమాచారం భూతల కేంద్రాలకు ప్రసారంచేస్తూ నేఉన్నాయి

1963లో జరిగిన అణ్వాయుధ పరీక్షల నిషేధపు పరిమిత సంధికి భిన్నంగా జరిగే రహస్య అణు పరీక్షలను కనిపెట్టటంలో ఈ గస్తీ ఉపగ్రహాలు తోడ్పడితాయి.

యుద్ధ విరమణ శ్రేణి ప్రాంతంలో బాంబు ప్రేలి ఒకని మరణం

శ్రీనగర్ జూలై 24 (యు.ఎన్ ఐ)

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి సమీపంలోని యూరి ప్రాంతంలో ఈ నెల 22వ తేదీ ఉదయం ఒక బాంబు ప్రేలి ఒక వ్యక్తి మరణించాడు

ఇక్కడికి నేడు అందిన సమాచారం ప్రకారం బారాముల్లా జిల్లాకు చెందిన ఒక సివిలియన్ పోర్టర్ ఒక చౌకీ నుండి మరో చౌకీకి రేషన్ తీసుకువెడుతుండగా ఆ బాంబును ప్రమాదవశాత్తున తొక్కాడని తెలుస్తున్నది. ఆయనను ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా దారిలో మరణించాడు.

సంజీవరెడ్డిపై పోటీకి యస్. యస్. పి. యోచన

హైదరాబాద్, జూలై 24

సంయుక్త సోషలిస్టుపార్టీ పార్లమెంటరీ కమిటీ ప్రభావ కార్యదర్శి శ్రీ జె. వెంకటేశం నేడొక ప్రకటనలోగా ఆదిలాబాద్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు పోటీచేయాలని సంకల్పించిన శ్రీ సంజీవరెడ్డికి పోటీగా ప్రతిపక్ష అభ్యర్థిని నిలబెట్టడానికగల అవకాశాలను పరిశీలిస్తున్నట్టుగా పేర్కొన్నారు.

ఆదిలాబాద్ నియోజకవర్గంలోపోటీ కేవలం తమ పార్టీ వ్యవహారంగా ఉండలేదనీ దానిలో ఇమిడి ఉన్న సైద్ధాంతిక సూత్రాల దృష్ట్యా ప్రతిపక్షాలన్నీ సమంగా చేపట్టగలవని ఆశిస్తున్నట్టు ఆయన అన్నారు.

కర్నూలు అన్నురూట వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును పురస్కరించుకొని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసిన వ్యక్తి కేంద్రంలో పదవి లభింపచేయడమనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తాను భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

క్యూబాపై ఆర్థిక ఆంక్షలకు అర్జెంటీనా ప్రాతికూల్యం

వాషింగ్టన్, జూలై 24 (వ.యఫ్ పి)

క్యూబా ప్రభుత్వంపై ఆర్థిక ఆంక్షలు విధించడాన్ని అర్జెంటీనా వ్యతిరేకించింది

అమెరికా దేశాల సంస్థ ఓ ఏ యస్ మంత్రులస్థాయి సంప్రతింపుల సంఘ సమావేశంలో అర్జెంటీనా విదేశాంగ మంత్రి మిగ్వెల్ సంజిల్ జవాలా మాట్లాడుతూ క్యూబాతో దౌత్యసంబంధాలు తగ్గించేవులు రేపుకోవాలని కోరుతున్న తీర్మానం ఆచరణ సాధ్యమైనది కాదని అన్నారు

బొలీవియా, యురుగ్వే, చిలీ మెక్సికో దేశాలు ప్రస్తుతం క్యూబాతో దౌత్య సంబంధాలు కలిగి ఉన్నాయి.

వచ్చే నెల 9వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, జూలై 24 (పి టి ఐ)

వచ్చేనెల 9వ తేదీన "క్విట్ ఇండియా ఉద్యమ" వార్షికోత్సవం సందర్భంగా స్వాతంత్ర్యోద్యమం నాటి వివిధ నాయకులు యోధులు సమావేశమై దేశ స్వేచ్ఛా సమైక్యత రక్షణకు తిరిగి దీక్ష స్వీకారం చేస్తారు

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాం కిషన్ కూడా సమావేశంలో పాల్గొంటారు

రాంపల్లిలో శ్రమదానం

రాంపల్లి జూలై 24

మేడ్చల్ తాలూకాలోని రాంపల్లి గ్రామంలో ఈ నెల 19వ తేదీనాడు గ్రామస్థులు గ్రంథాలయ సభ్యులు కాంగ్రెసు సేవాదళ సభ్యులు గాంధీ గ్రహము స్థాపించడానికి ఉద్దేశించిన సమారు 300 చదరపు అడుగుల స్థలాన్ని ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు శ్రమదానం చేశారు. ఆరు ఏడు సంవత్సరాల బాలురుకూడా శ్రమదానంలో పాల్గొన్నారు.

ఆకాశవాణి

ఆదివారం 26-7-1964

హైదరాబాద్-ఎ

(406 మీ 739 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45వ కిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 మాతృముద్దావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 అనంతవాణి సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 7-45 బాపూరావ్ బోషి-ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితా సంగీతం 8-30 బాబూరావ్ బోషి-ఖయాల్ 8-45 పిల్లలకు పాటలు 9-00 వాతావరణ సూచన, ఇచ్చోకలియే 9-30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 10-00 సంగీత కచేరి 11-00 ప్రసారసమాప్తి

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగనాథ్ స్త్రీల కార్యక్రమము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాల వినోదం పిల్లలకార్యక్రమము 3-00 దయ్యాలు నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసంగాంశం 6-20 నగరవాణి నగర శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 సుజల్ గీత్ 7-30 విజయవాడనుండి 7-45 చిత్రసీమ 8-30 బాపూరావ్ బోషి: ఖయాల్ 8-45 ప్రసంగం (ఉర్దూ) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి నుండి 10-10 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

కడప

285.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.1 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

ఉ: 89.42 మీ (3355 కిలోసై (హైదరాబాద్ మాత్రమే)

6-30 హైదరాబాద్ ఎ నుండి 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

6-00 హైదరాబాద్ ఎ నుండి 8-30 కె. పుష్ప 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ నుండి 2-10 టి విశ్వనాథ్: వేణువు 2-20 హైదరాబాద్ ఎ నుండి 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ నుండి 1-20 గ్రామస్థుల కార్యక్రమము

గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ నుండి 8-30 సంగీతం ప్రవంతి 8-55 హైదరాబాద్ ఎ నుండి 9-25 విరామ సంగీతం 9-30 ఈమని శంకరశాస్త్రి: వీణ 10-30 హైదరాబాద్ ఎ నుండి 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం ప్రసారపరిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 కిరంజని 6-55 మాతృముద్దావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 త్యాగరాజ కృతి సమారాధన, 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంతీయ 8-30 పాల వెల్లి 9-00 ప్రసార సమాప్తి

మ: 12-30 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ 1-00 రంగనాథ్ (హైదరాబాద్ నుండి రిలే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ నుండి 4-00 ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసంగాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 అభిజ్ఞుల అభిప్రాయం 7-45 హిందూస్థానీ సంగీతం 8-00 అర్. కృష్ణమూర్తి వీణ 8-30 అర్ కృష్ణమూర్తి వీణ 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 వాద్య పరిచయం 9-45 లలిత సంగీతం వి. పరస్వతి 10-00 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

కామన్వెల్త్ దేశాల వాణిజ్య మంత్రుల సమావేశం

లండన్ జూలై 24 (రాయిటర్)

కామన్ వెల్త్ దేశాల వాణిజ్యశాఖ మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటిష్ కార్మిక ప్రతిపక్ష నాయకుడు నేడు కామన్సుసభలో ఒక సూచన చేశారు.

Printed by K. R Pattabhiram, B A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K R Nandagopal L.M.B. Editor: Gora Sastry.

పర్వత ప్రాంతాలలో యుద్ధపద్ధతులతర్ఫీదు

న్యూఢిల్లీ జూలై 24

పర్వత ప్రాంతాలలోనూ ఉన్నత ప్రదేశాలలోనూ యుద్ధం చేయటంలో మంచి ప్రావీణ్యం గడించేటుగా సైనిక అధికారులకూ ఇతర హోదాల వారికీ యిచ్చే శిక్షణా కార్యక్రమంలో కొత్త పద్ధతులు ప్రవేశపెట్టి, తిరిగిదిద్దారు

ఆయుధాలను ఉపయోగించటంలోనూ, అడ్డంకులను అధిగమించటంలోనూ, గెరిలా యుద్ధంలోనూ వాస్తవిక పరిస్థితులను సృష్టించి శిక్షణ యిచ్చి సైనికులను యుద్ధానికి సన్నద్ధులను చేస్తారు

యుద్ధ విషయాలలో సైనికులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా శిక్షణ యివ్వటమే గాకుండా అందరికీ కలిపి సమష్టిగా గూడా శిక్షణ యిస్తారు ఈ రెండు రకాలైన శిక్షణను సమపాళ్లలో చేశారు

సైనిక అధికారులు సైనికులలో ఒక్కరూ సహనశక్తిని పెంపొందించేయటానికి ప్రత్యేక శిక్షణ యిస్తారు సైనికులు శిక్షణ కార్యక్రమంలో యిచ్చే అంతరాయాలు, ఇందుకోసంగాను ఉన్నత ప్రదేశాలలో జరిపే యుద్ధంలో శిక్షణ యివ్వటానికి ఉద్దేశించబడిన పాఠశాలలలో శిక్షణ సౌకర్యాలను పెంచారు అంతేగాకుండా అటవీ యుద్ధంలో శిక్షణ యివ్వటానికి డెహ్రాడూన్‌లో ఒక పాఠశాలను యేర్పాటు చేశారు అటువంటి శిక్షణ యివ్వటానికి సంచారబట్టు ఒకటి వివిధ యూనిట్లను దర్శిస్తున్నది

నివసించ వీలుగాని అడవులలోనూ పర్వత ప్రాంతాలలోనూ దీర్ఘకాలం వుండి, గస్తీతిరగటం జరిపే సైనికులకు నాయకత్వం వహించేవారులకు యువఅధికారులలో శారీరక, మానసిక బలాన్ని పెంపొందజేయటానికి మహారాష్ట్రలోని వదాతిదళ పాఠశాలలో వారి ఈ ప్రత్యేక శిక్షణ యిస్తారు

ఆహారపదార్థాలు కొరతపడిన సందర్భాలలో అడవులలో లభ్యమయ్యే ఓషధులు, యితర వస్తువులను ఎలా వినియోగించుకోవలసిందీ గూడా ఈ అధికారులకు నేర్పుతారు

అధికారులు శరీరసౌష్ఠవం కలిగివుండేట్లు చేయటానికి పాటుపడతారు దానికి అధిక ప్రాముఖ్యమిస్తారు

కొత్తరకపు ప్రజాస్వామ్య సంబంధాలద్వారా అధికారులు యితర హోదాలవారి మధ్య సౌభ్రాతృత్వ భావం అధికంచేస్తారు

సింగపూర్‌లో ఘర్షణల పునఃప్రజ్వలన

సింగపూర్ జూలై 24 (ఎ పి)

సింగపూర్‌లో నేడు తిరిగి మలయన్లకు చైనీయులకు మధ్య కొట్టాటలు చెలరేగాయి నగరంలో 12 బోట్ల ఉభయజాతుల ప్రజలమధ్య సంఘర్షణలు జరిగాయి కర్ఫ్యూ నడలి చిన విరామ సమయంలో ఈ ఘర్షణలు జరిగాయి

మలయన్ తీవ్రవాదులే కారకులని ప్రధాని ప్రకటన

సింగపూర్ ఘర్షణలకు మలయన్ తీవ్రవాదులే కారకులని ప్రధాని టీకు వాన్ యు ప్రకటించి, జాతి కలహాలను రెచ్చగొట్టడం ద్వారా మలయేసియన్లను ఏలిదియాలని వారు యత్నిస్తున్నట్టు యన ఆరోపించారు

తూర్పుపాకిస్తాన్ అసెంబ్లీ ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

ఢాకా, జూలై 24 (పి టి ఐ)

ప్రతిపక్షసభ్యుడు సుల్తాన్ అహ్మద్ సస్పెన్షన్‌లో ఉన్నంతకాలం తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ ఆవరణలో ప్రవేశించరాదని స్పీకర్ యిచ్చిన రూలింగ్‌పట్ల నిరసనగా అసెంబ్లీ ప్రతిపక్ష సభ్యులంతా నిన్న వాకౌట్ చేశారు.

మధ్యప్రదేశ్ స్వయంపోషక పథకాల పునర్వ్యవస్థీకరణ

భోపాల్, జూలై 24 (యు.ఎన్ ఐ)

అదికాహారోత్పత్తి సాధనకై స్వయంపోషక పునర్వ్యవస్థీకరణకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది ఈ శాఖను వీలైనంతమేరకు వికేంద్రీకరిస్తారు.

జనసంఘ్ కార్యకర్తల నిరాహార దీక్ష

ఢిల్లీలో 28వ ప్రారంభం

న్యూఢిల్లీ, జూలై 24 (పి టి ఐ.)

ఆహారధాన్యాలు, తదితర జీవితావసరవస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఢిల్లీ జనసంఘ్ కార్యకర్తలు ఈ నెల 28వ తేదీనుండి మూడురోజులపాటు ఇక్కడ నిరశనదీక్షనునిర్వహిస్తారని సంఘ్‌అధ్యక్షులు శ్రీహార్ దయాళ్ దేవ్‌గన్ నేడిక్కడ విలేకరులకు తెలియచేశారు. 21 ప్రదేశాలలో జరిగే నిరవధిక దీక్ష కార్యక్రమంలో 15 వందల మంది జనసంఘ్ కార్యకర్తలు పాల్గొంటారన్నారాయన.

మహబూబ్‌నగర్ జిల్లా స్వరకారుల మహాసభ

మహబూబ్‌నగర్, జూలై 24

మహబూబ్ నగరంజిల్లా స్వర్ణకారుల ప్రథమ మహాసభ ఈ నెల 12వ స్థానిక శ్రీరామ మందిరంలో జరుపబడినది ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంస్థ ప్రధానకార్యదర్శి యం గోవిందాచారి [illegible] 600 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయినారు. ప్రార్థనానంతరం సభాకార్యక్రమము ప్రారంభమైనది సభాధ్యక్షులు వారికి మహబూబ్ నగరం జిల్లా స్వర్ణకారుల పక్షమున పత్రమొకటి సమర్పించబడినది. శ్రీ యం. రాంరెడ్డి (యం ఎల్. ఏ) గారు ప్రసంగిస్తూ ప్రభుత్వము స్వర్ణకారులకు ప్రస్తుతము ఇచ్చు ఆర్థిక సహాయము సరిపోక కటుంబపోషణ దుర్భరమైనప్పటికీ ఇబ్బందులకు గురియగుచున్నారు కాబట్టి వారికి తగురీతుల ఆర్థిక సహాయము గావించి వారికి అన్ని రంగాలలో ప్రవేశించుటకు ప్రభుత్వము సహకరించాలని చెప్పారు మున్సిపల్ చైర్మన్ పత్తూరి రంగయ్యగారు మాట్లాడుతూ వృత్తిని కొల్పోయి ఇబ్బందిపడుచున్న మహబూబ్ నగర పట్టణ స్వర్ణకారుల గృహములపై నున్న పన్నులను రద్దు చేయించగలనని చెప్పారు. అధ్యక్షపీఠమునుండి శ్రీ ఎం. గోవిందాచారి ప్రసంగిస్తూ, సమాజములో ప్రాచీనకాలంనుండి స్వర్ణకారులకు గల గౌరవ మర్యాదలు ఈనాడు మంటగలసి వారివృత్తి పర్యవసానమై వగల నిర్మాణములోగల ఒక రసాత్మకమైన కళ లోపించినది అందువల్ల స్వర్ణకారులు తమ దైనందిన జీవితము నిర్వహించుటలోఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వము వారి పిల్లలకు ఉచితవిద్య ఉన్నతవిద్యఅభ్యసించిన స్వర్ణకారులకు ప్రభుత్వశాఖలలో ఉద్యోగాలుకల్పించ వలసియున్నదని వివరించారు. శ్రీ బాలబ్రహ్మచారి అష్టావధానముఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడినవి. విషయవళలో వివిధ విషయములపై చర్చించబడి కొన్ని తీర్మానములు ఆమోదించబడినవి. ఈ దిగువ సుదహరించిన ప్రకారము కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభోజయ్యాచారి, అధ్యక్షులుగోవిందాచారి ఉపాధ్యక్షులు. పి రామాచారి. కార్యదర్శి కె. సుదర్శనాచారి. సహాయ కార్యదర్శి శ్రీ హరి కోశాధిపతి.

కైరాన్ బంధుకోటి సేకరించిన బ్యాంక్ రుణాలపై దర్యాప్తు

జలంధర్, జూలై 24 (యు. ఎన్. ఐ)

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు ఆయన కుటుంబీకులకు బంధువులకు లేదా వారి చెందిన సంస్థలకు సవిశేషమైనరుణ సదుపాయాలనైనా కల్పించినట్లు, ఆ విషయాలను తెల్పవలసిందని కోరుతూ వివిధ బ్యాంకులకు రిజర్వుబ్యాంకు సర్క్యులర్ జారీచేసింది.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండర్ నోటీస్
రామగుండం కొత్తగనులవద్ద కాలరీ భవనాల నిర్మాణ మరమ్మత్తులు, నీటి సరఫరాలో సహా మిసెలినియస్ పనులు వస్తువుల సరఫరాలకు సర్టిఫికేట్ పాతిపదికపై 1964వ సంవత్సరానికి సీలుపెసిన టెండర్లను కోరడమైనది. టెండర్లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ చిరు రామాకు పంపవలెను

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 1963వ సంవత్సరంలో నమోదించిన మెడ్యూల్సులకు ఎంత శాతం ఎక్కువ లేదా తక్కువగా తమ రేట్లు ఇవ్వదలచినదీ కంట్రాక్టర్లు పేర్కొనవలెను టెండర్ ఫారములు ఈ క్రింద పేర్కొన్న ఆఫీసులలో విక్రయించబడును సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేమాస్టర్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు ఆంధ్రప్రదేశ్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ బెల్లంపల్లి సుందర్రి డివిజన్ అసిస్టెంట్ పేమాస్టర్, మందమర్రి రామకృష్ణాపూర్ డివిజన్ అసిస్టెంట్ పేమాస్టర్, రామకృష్ణాపూర్, రామగుండం డివిజన్ అసిస్టెంట్ పేమాస్టర్ రామగుండం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మెహర్, మంజీర్ పి బి నెం 18 జీరాబాద్ పోస్టు, హైదరాబాద్-4 అం. ప్ర-ఆఫీసు పనిదినాలు రోజులలో ఉదయం 8 గంటలనుండి సాయం తం 5 గంటలలోగా రెండు రూపాయలు చెల్లించి టెండరు ఫారం పొందవచ్చును

సంవత్సరంలో నిర్వహించవలసిన పనులకు కాగల సుమారు వ్యయం, టెండరుతోపాటు డిపాజిట్ చేయవలసిన 2 శాతం ధరావతు సొమ్ము ఈ క్రింద తెలియ పరచడమైనది

స్కెచ్ వివరాలు	పనులకు కాగల సుమారు వ్యయం	2 శాతం ధరావతు సొమ్ము
రామగుండం కాలరీస్:		
1వ స్కెచ్: 5వ ఇంక్లైన్ వరకు	రు 2 10 000/-	రు 4 200/-

అమోదించబడిన టెండరుదారు, కంపెనీ కోరినప్పుడు అవసరమైన పని ముట్లు, పరికరాలతో సహా కార్మికులను తెచ్చుకొని, పని నిర్వహించాలి సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్ణయించిన రేట్ల ప్రకారం కంట్రాక్టరు కార్మికులకు డబ్బు చెల్లించాలి

కొత్తగూడెం కాలరీస్ పేమాస్టర్, లేదా బెల్లంపల్లి డెప్యూటీ జనరల్ మేనేజర్ లేదా మందమర్రి డివిజన్ అసిస్టెంట్ పేమాస్టర్, లేదా రామకృష్ణాపూర్ డివిజన్ అసిస్టెంటు పేమాస్టర్, లేదా రామగుండం డివిజన్ అసిస్టెంట్ పేమాస్టర్ లేదా హైదరాబాదులోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీసులలో ధరావతు సొమ్మును కొట్టుకొని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరిట ఎండార్సుచేసిన ప్రభుత్వ సెక్యూరిటీలు, బ్యాంకు గ్యారంటీలు, షూర్టీ బాండ్ల రూపంలో చెల్లించి, కంట్రాక్టర్లు టెండర్లు పంపవచ్చును.

టెండర్లు స్వీకరించడానికి తుది గడువు 1964 ఆగస్టు 22వ తేదీసాయంత్రం 5 గంటలు 1964 ఆగస్టు 24వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు టెండర్ల పరిశీలన జరుగుతుంది

కారణాలు పేర్కొనకుండా ఏ టెండరునుకానీ, లేదా అన్ని టెండర్లను కానీ విరాళించడానికి జనరల్ మేనేజర్ కు హక్కు ఉంది

జనరల్ మేనేజర్
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
(ఆంధ్రప్రదేశ్)

కోడూరి కౌసల్యాదేవి రచించిన "చక్రభ్రమణం" నవల ఆధారంగా నిర్మించిన సాంఘిక చిత్రం—
మీ అభిమాన తారల సమ్మేళనం
మీ అభిమాన సంస్థ నిర్మాణం
చీఫ్. హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్
అపూర్వ వారి
డాక్టర్ చక్రవర్తి
ఇందీవరమధుసూదనరావు-శ్రీధర్ సుబ్బరాయుడు
సంగీతం: రాజేశ్వరరావు....
దర్శకత్వం: నారదస్టూడియోస్-హైదరాబాద్
నవయుగ బిడుదుల
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

విజయవంతమైన 8వ వారం!
అశ్వరాజ్ పిక్చర్స్ వారి
శ్రీసత్యనారాయణ మహాత్మ్యం
ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, కాంతారావు, రమణారెడ్డి, గిరిజ
ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00. 9-30
లక్ష్మి-వరంగల్ మోహన్-నిజామాబాద్
—వాణి రిలీజ్—

19వ సంయుక్త వారం!
సురేష్ ప్రొడక్షన్స్ వారి
రాముడు-భీముడు
ఎన్. టి. రామారావు జమున ఎస్ వి రంగారావు, రేలంగి
గిరిజ రాజనాల సూర్యకాంతం
సాగర్-హైదరాబాద్
ఆటల సమయాలు: 2-30 6-00, -30
—వాణి రిలీజ్—